


# విజయభాను




విశాఖపట్నం, మంగళవారం 09-05-2023 | VIJAYABHANU DAILY * VISAKHAPATNAM | సంపుటి : 47 సంచిక : 198 పేజీలు : 08 వెల : 1 రూపాయి

## నేటి నుంచి 'జగనన్నకు చెబుదాం'

### నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమం

### ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి, (విజయభాను న్యూస్) : వివిధ ప్రభుత్వ సేవలకు సంబంధించి ప్రజల సమస్యలను నిర్దిష్ట సమయంలోగా నాణ్యతతో పరిష్కరించడంతో పాటు నాణ్యమైన సేవలను అందించడమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమాన్ని నేటి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం క్యాంప్ కార్యాలయం నుంచి లాంఛనంగా ప్రారంభించనున్నారు. సంతృప్త స్థాయిలో ప్రజా వినతుల పరిష్కారమే లక్ష్యంగా కొత్త కార్యక్రమం చేపట్టనున్నారు సీఎం జగన్.

జగనన్నకు చెబుదాం కార్యక్రమం లక్ష్యాలివే..

ప్రతి వినతి పరిష్కారం అయ్యే వరకూ ట్రాకింగ్ సంక్షేమ పథకాలు, ప్రభుత్వ సేవలకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో మీకు ఎదురయ్యే మీ సమస్యలకు మరింత మెరుగైన, నాణ్యమైన పరిష్కారం చూపాలన్న

తరువాయి 2లో..

## ఆనంద నిలయం దృశ్యాలు..

### పోస్టు చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు : తితిదే సీవీఎస్ఓ

తిరుమల: తిరుమల ఆనంద నిలయం దృశ్యాలను చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తిరుమల తిరుపతి దేవస్థానం చీఫ్ విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీవీఎస్ఓ) నరసింహ కిషోర్ వెల్లడించారు. తితిదే నిబంధనల ప్రకారం శ్రీవారి ఆలయంలోకి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకెళ్లడం, వీడియో చిత్రీకరించడం చట్టపరంగా నేరం అనే విషయం భక్తులందరికీ తెలుసని అన్నారు. ఈ మేరకు ఘటనపై స్పందిస్తూ సీవీఎస్ఓ ప్రకటన విడుదల చేశారు. "ఆదివారం రాత్రి తిరుమలలో ఉరుములతో కూడిన వర్షం కురవడంతో దాదాపు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. అదే సమయంలో సదరు భక్తుడు లోపలికి తీసుకెళ్లిన పెన్ కెమెరాతో వీడియో చిత్రీకరించినట్లు అనుమానిస్తున్నాం. శ్రీవారి ఆలయంలో పాటించాల్సిన నిబంధనల గురించి

తరువాయి 2లో..

## డ్రగ్స్ వద్దు చదువే ముద్దు

- డ్రగ్స్ రహిత రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దుదాం
- విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజీలో యాంటీ డ్రగ్స్ పై సదస్సు

### యాంటి డ్రగ్ అండ్ గంజాయి కాంపెయిన్ గోడ పత్రిక ఆవిష్కరించిన నగర సిపి త్రివిక్రమ వర్మ



దువ్వాడ/గాజువాక (విజయభాను న్యూస్) : నేటి భవితకు డ్రగ్స్ వద్దు చదువే ముద్దు అనే నినాదంతో విశాఖపట్నం నగర పోలీసులు "డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా యాంటీ డ్రగ్ అండ్ గంజాయి కాంపెయిన్ ను దువ్వాడ వద్ద గల విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కాలేజీ నందు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కు మరియు డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ దిశగా జరుగుతున్న ఈ క్యాంపైన్ కు నగర పోలీస్ కమీషనర్ డా.సి.ఎమ్. త్రివిక్రమ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరము చదువుతున్న విద్యార్థులకు యాంటీ డ్రగ్ పై అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి డా.ఎమ్.వి.ఆర్.రాజు సైకాలజిస్ట్, సురేష్ బెతా, సి.ఈ.ఒ ద్రోణ కన్సల్టెన్సీ, డా.రామిరెడ్డి, సైకియాట్రిస్ట్, కె.ఆనంద్ రెడ్డి, డిసిపి-2 అతిథులుగా విచ్చేశారు. ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమం లో నగర పోలీస్ కమిషనర్ డా.సి.ఎమ్. త్రివిక్రమ వర్మ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు లేని సమాజన్ని సాధించడమే ముఖ్య లక్ష్యం అన్నారు. ఈ లక్ష్య సాధనకి ప్రభుత్వాలు, సంస్థలు, కుటుంబాలు, వ్యక్తులందరూ కలిసి పని చేయాలని సూచించారు. అవగాహాన అందరికీ ముఖ్యముగా యువతకి కల్పించే


తరువాయి 2లో..




## వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించండి

### సంతృప్తికరమైన పరిష్కారం చూపాలి

### - జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్



విశాఖపట్నం **(విజయభాను న్యూస్) :** వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, సంతృప్తి కరమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో వివిధ మండలాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ శ్రీనివాసమూర్తి తో కలసి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్

తరువాయి 2లో..

## లిక్కర్ స్కాం కేసులో ట్విస్ట్.. శరత్ చంద్రారెడ్డికి బెయిల్

ఢిల్లీ: లిక్కర్ స్కాం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అరెస్టయిన అరబిందో డైరెక్టర్ పెనక శరత్ చంద్రారెడ్డికి బెయిల్ ముంజూరైంది. ఈ మేరకు ఢిల్లీ హైకోర్టు పూర్తి స్థాయి బెయిల్ మంజూరు చేసింది. వివరాల ప్రకారం.. లిక్కర్ కేసులో భాగంగా అరెస్ట్ అయిన శరత్ చంద్రారెడ్డి తీహార్ జైలులో ఉన్నారు. అయితే, తన భార్య అనారోగ్యం దృష్ట్యా ఆమెను చూసుకోవాలని, అందుకు ఆరు వారాలు బెయిల్ మంజూరు చేయాలని పిటిషన్ దాఖలు చేశారు.

ప్రత్యేక జడ్జి ఎంకే నాగ్‌పాల్ దీనిపై విచారణ చేపట్టారు. ఈ క్రమంలో నాలుగు వారాల మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. తన నాయనమ్మ అంత్యక్రియల నిమిత్తం బెయిల్ కోరుతూ శరత్‌చంద్రారెడ్డి జనవరి ఆఖరి వారంలో పిటిషన్ దాఖలుచేయగా నాడు ప్రత్యేక న్యాయస్థానం ఆయనకు 14 రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, తాజాగా తన భార్య అనారోగ్య కారణాల దృష్ట్యా శరత్ చంద్రారెడ్డి విజ్ఞప్తి మేరకు దిల్లీ హైకోర్టు పూర్తి స్థాయి బెయిల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇక, ఢిల్లీ మద్యం కేసులో నగదు అక్రమ చలామణి వ్యతిరేక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఆయనను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే.

## కర్ణాటక 'సార్వభౌమత్వం' పిలుపుపై దుమారం..

### కాంగ్రెస్‌పై ఈసీకి ఫిర్యాదు



బెంగళూరు: కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజు కీలక పరిణామం. కర్ణాటకప్రతిష్ఠకు, సార్వభౌమత్వానికి సమగ్రతకు ముప్పు వాటిల్లేలా తమ పార్టీ ఎవరినీ అనుమతించదంటూ సోనియా గాంధీ పేరిట కాంగ్రెస్ ఇటీవల చేసిన ఓ ట్వీట్ దుమారం రేపింది. ప్రధాని నరేంద్ర మోదీ మైసూరులో నిర్వహించిన ప్రచారంలో భాగంగా ఈ వ్యాఖ్యలను ఖండించారు. వేర్పాటువాదంపై ఆ పార్టీ బహిరంగ ప్రకటనలు చేస్తోందని ఆరోపించారు. భాజపా సైతం ఈ ట్వీట్‌పై మండిపడింది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ తోపాటు సోనియాపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత ఎన్నికల సంఘానికి లేఖ రాసింది. 'కాంగ్రెస్ ట్వీట్ దురదృష్టకరం. స్వాతంత్ర్య పోరాటంలో భాగమైన కన్నడవాసులను అవమానించడమే ఇది. జాతీయవాదులు, ప్రగతిశీలవాదులైన కర్ణాటక పౌరులను రెచ్చగొట్టేలా ఈ ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో సమభావం, శాంతిసామరస్యాలకు విఘాతం కలిగించడమే దీని వెనకున్న ఉద్దేశం. దేశాన్ని దెబ్బతీయాలనే లక్ష్యం ఉన్న కొన్ని వర్గాల మద్దతు, ఓట్లు పొందేందుకే ఈ ట్వీట్ చేశారు' అని ఎన్నికల సంఘానికి రాసిన లేఖలో భాజపా పేర్కొంది.

కాంగ్రెస్ పార్టీ.. దేశ వ్యతిరేక శక్తుల పట్ల పక్షపాతం వహించే పార్టీ అని, పీఎఫ్ఐ వంటి వేర్పాటువాద సంస్థలు, ఉద్యమాలకు ఇది మద్దతిస్తోందని

తరువాయి 2లో..



# విజేఎఫ్ పై విష ప్రచారాలు మానండి

– జర్నలిస్టుల పరువును తీసే విధంగా వ్యవహరించకండి – కొద్దిమంది స్వార్థం కోసమే వివాదాలు

– వీ.జె.ఎఫ్ కే మెజార్టీ సభ్యుల మద్దతు – రెచ్చగొట్టే విధంగా మెసేజులు చేస్తున్న సంయమనం పాటిస్తున్నాం

– ఎన్నికల్లో గెలిచిన వారికి బాధ్యతలు అప్పగించేందుకు సిద్ధం

– విజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు

డాబాగార్డెన్స్ (విజయభాను న్యూస్): సీనియర్ జర్నలిస్టులమని చెప్పుకునే కొంతమంది కావాలనే మూడున్నర దశాబ్దాల చరిత్ర కలిగిన వి.జె.ఎఫ్ పరువును బజారుకీడ్చే చర్యలు చేపట్టడం విచారకరమని విజేఎఫ్ అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు పేర్కొన్నారు. సోమవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది సభ్యులు తొలుత 12 కోట్ల రూపాయల అవినీతి జరిగిందని, తర్వాత 20 లక్షలు అవినీతి జరిగిందని, ఆ తర్వాత గంట్ల శీను బాబుకి ప్రెస్ క్లబ్ కొంచెం అమౌంట్ అప్పు ఉందని ఇలా నానా రకాలుగా వాట్సప్ గ్రూపులలో ప్రచారాలు చేస్తూ,అధికారులను కలిసి ఫిర్యాదులు చేస్తూ ప్రెస్ క్లబ్ పరువును తీస్తున్నారని అన్నారు.కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన త్రిసభ్య కమిటీకి వచ్చిన ఆరోపణల నేపథ్యంలో అన్ని ఆధారాలను అందించడం జరిగిందన్నారు.కమిటీ నివేదిక కోసం ఎదురుచూస్తున్న సమయంలో కొంతమంది కావాలని పనిగట్టుకుని లేనిపోని ఆరోపణలు గుప్పిస్తూ వాట్సప్ గ్రూపులలో మెసేజ్లు చేస్తున్నారని చెప్పారు.నివేదిక వచ్చేవరకు తాము సంయమనం పాటించాలని భావించామని తెలిపారు. ప్రెస్ క్లబ్ పై అవగాహన లేని వాళ్ళు కొందరు చేస్తున్న ఆరోపణల పై

తాము గట్టిగా స్పందిస్తే పరిస్థితి వేరుగా ఉంటుందన్నారు.ఆరోపణలు చేస్తున్న కొంతమంది అసలు స్వరూపాలు అందరికీ తెలుసన్నారు.వారిలో ప్రతి ఒక్కరికి సంబంధించిన బాగోతాలపై తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని చెప్పారు.కానీ తాము ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని భావిస్తున్నామని చెప్పారు.వారిలా తాము ఎదురుదాడికి ప్రయత్నించడం లేదని సంయమనం పాటిస్తున్నామని పేర్కొన్నారు. కాలం చెల్లిన కార్యవర్గం అనే వ్యాక్యాలు చేయడం సంస్కారం కాదని చెప్పారు. గత చరిత్రను చూసుకుంటే కొత్త కమిటీ ఏర్పడే వరకు పాత కమిటీ బాధ్యతలు చూసుకుంటుందని తదుపరి గెలిచిన వారికి బాధ్యతలు అప్పగిస్తుందని వెల్లడించారు. 35 ఏళ్లుగా (గతంలో )ఇదేవిధంగా ఎన్నికలు జరిగాయని చెప్పారు.ఈమాత్రం అవగాహన లేకుండా కాలం చెల్లిన కార్యవర్గం అని చేస్తున్న ఆరోపణలు చెల్లవని అన్నారు.2018లో చివరి కోర్టు కేసు పై తీర్పు ఆధారంగా ఎన్నికలకు వెళ్లాలని సిద్ధమవుతున్న తరుణంలో కోవిడ్ కారణంగా మూడేళ్లు ఎన్నికలకు ఆటంకం ఏర్పడిందన్నారు. కోర్టు డైరెక్షన్ మేరకు,జిల్లా కలెక్టర్ సూచనలతో, ప్రెస్ క్లబ్ బైలా ప్రకారం ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న తరుణంలో విజేఎఫ్ పై ఎటువంటి అవగాహన లేని కొంతమంది కావాలని ఎన్నికలను ఆపేందుకు ప్రెస్ క్లబ్ పై ఆరోపణలు చేస్తున్నారని




అన్నారు.నిజంగా ఎన్నికలు జరగాలనుకుంటే ప్రెస్ క్లబ్ కమిటీకి సహకరించి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాల్సిందే అన్నారు.కానీ అలా జరగలేదని చెప్పారు. ప్రతిరోజు మీడియా వాట్సప్ గ్రూపులలో అదేపనగా ప్రెస్ క్లబ్ పై చెడు ప్రచారాలు చేయడమే తమ పని అన్నట్లుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.తాము బాధ్యతలు చేపట్టిన సమయంలో ప్రెస్ క్లబ్ ను రూ. 35 వేలుతో అప్పగించారని తెలిపారు. కానీ 12 కోట్ల మేర అవినీతి జరిగిందని అర్థంపర్థం లేని ఆరోపణలు చేస్తూ తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జరగకుండా ఆపేందుకు వాళ్ళు చేసిన ప్రయత్నాలు ఏవి ఫలించలేదని చెప్పారు. సుమారు 700 పైగా సభ్యత్వ నమోదు జరిగిందని పేర్కొన్నారు.

దీన్ని బట్టి మెజార్టీ సభ్యుల మద్దతు ప్రెస్ క్లబ్ కమిటీకి ఉందనే ఉన్న విషయం అవగతమవుతుందన్నారు. ఎంత రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేస్తూ, మీడియా గ్రూపులలో మెసేజ్లు పెట్టినప్పటికీ తాము సంయమనం పాటిస్తున్నామని పేర్కొన్నారు.త్రిసభ్య కమిటీ నుంచి వచ్చే నివేదిక కోసమే ఎదురుచూస్తున్నామని చెప్పారు. నివేదిక వచ్చిన అనంతరం నిబంధనల మేర ఎన్నికల ప్రక్రియ కొనసాగుతుందని వెల్లడించారు.కొత్తగా ఎన్నికైన సభ్యులను ఆహ్వానించి వారికి ప్రెస్ క్లబ్ బాధ్యతలను అప్పగిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో వి.జె.ఎఫ్ కార్యదర్శి దాడి రవికుమార్, ఉపాధ్యక్షులు నాగరాజు పట్నాయక్, కోశాధికారి పి.ఎన్.మూర్తి సభ్యులు సనపల మాధవ్,ఈరోతి ఈశ్వరరావు,గిరిబాబు పాల్గొన్నారు.

## దళిత అధికారుల పై వేధింపులు

– భీమ్ సేన నేత రవి సిద్ధార్థ




మద్దిలపాలెం (విజయభాను న్యూస్): రాష్ట్రంలో దళితులు ఏ హెూదాలో ఉన్న కులం కారణంగా వివక్షకు గురి అవుతున్నారని భీమ్ సేన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎం. రవి సిద్దార్థ పేర్కొన్నారు. ఆయన సోమవారం రేసపు వానిపాలేం లో గల అంబేడ్కర్ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు.స్వయం గౌరవంతో విధి నిర్వహణలో అధి కారులు అనేక అవమానాలకు, గురి అవుతున్నారు అన్నారు. కడప జిల్లాలో అచ్చెన్న హత్య నేపద్యాల నుంచి నిత్యం ఎక్కడో ఒక చోట వేధింపులు తప్పడం లేదు అని విచారం వ్యక్తం చేశారు.అలాగే, జీవీఎంసీ కమీషనర్ గా విధులు నిర్వహించిన రాజాబాబు (ఐఏఎస్) వరకు అందరూ దీనిలో బాధితులేనని తెలిపారు. దళితులు అధికారులు గా ఉన్న నేపద్యంలో వాళ్ళపై అవినీతి ఆరోపణలు చేస్తూ, మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని, ఇదొక రకమైన ఎట్రాసిటీ అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను అన్నారు.మీడియా సమావేశంలో భీమ్ సేన అధ్యక్షుడు జే. ఓంకార్ వేంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు జీ.శివకుమార్, సీ హెచ్.శ్రీకాంత్, ప్రసాద్ మాస్టర్, కోశాధికారి ఎం.పైడిరాజు, వీరన్న, రాము, సర్వేశ్వర రావు, అప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ఉచిత కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన మల్లాడి



యానం విజయభాను : యానం కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజకవర్గం లో ఓల్డ్ ఏజ్ హేజ్ హెూమ్ వ్యవస్థాపకుడు పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు ఆధ్వర్యంలో నిరుపేద లకు ఉద్యోగాలు పొందాలని తపనతో ఎంత కష్టమైనా తమ తల్లిదండ్రులు కలలు కన్న కలలు నెరవేర్చే విధంగా తమ బిడ్డలను ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు మల్లాడి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇందులో భాగంగానే గత ఐదు నెలలుగా యూ డి సి, ఎల్ డి సి, కోచింగ్ ఇస్తూ అలాగే గత నెలలో కానిస్టేబుల్ ఫిజికల్ టెస్ట్ లో పాస్ అయిన నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ సెంటర్ ను ప్రారంభించిన పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు. సుమారు ఒక్కొక్క స్టూడెంట్ కు 8 వేల నుంచి 10,000 ఉచిత సిలబస్ అయ్యే ఖర్చు సంబంధించి తానే భరిస్తూ, మధ్యాహ్నం భోజన సదుపాయాలు ఏర్పాటు చేస్తూ, సాయంత్రం అల్పాహారాన్ని నిరుద్యోగ యువతకు సమకూరుస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్న మల్లాడి. ఆ కోచింగ్ సెంటర్ ని ప్రారంభించిన మల్లాడి మాట్లాడుతూ... కష్టపడి, ఇష్టపడి, అనుకున్న జీవిత లక్ష్యాన్ని చేరేందుకు ప్రతి ఒక్కరూ సంసిద్ధం కావాలని ప్రతి ఒక్కరూ అనుకున్న గమ్యాన్ని చేరే వరకు పోరాటం చేయాలని యువతకు మల్లాడి పిలుపునిచ్చారు.

## మా మొర ఆలకించండి మహాప్రభువు



యానం విజయభాను : యానం కేంద్రపాలిత ప్రాంతం యానాం భీమ్ నగర్, యు కె వి నగర్, వికాస్ కాలనీ, సిద్ధార్థ నగర్ గ్రామాలకు చెందిన కనకాల పేట రోడ్డులో గల హిందూ దళిత స్మశాన వాటిక భూమిని ఇతరులు ఎవరు ఆక్రమించకుండా చర్యలు తీసుకోవాలని అక్కడ జరుగుతున్నటువంటి చేపల వ్యాపారులకు రేకుల షెడ్లు వెయ్యకుండా అక్కడనుండి ఆ వ్యాపారాలను ఇందిరాగాంధీ మార్కెట్ కాంప్లెక్స్ లోకి తరలించే విధంగా పరిపాలన అధికారి, మున్సిపల్ కమిషనర్, పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ ఈ నాలుగు గ్రామాల ప్రజలు భీమ్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి సోమవారం ర్యాలీగా నడిచి వచ్చి దళిత బాంధవుడైన పోనుగుమట్ల విష్ణుమూర్తి చేతుల మీదుగా ఆర్ ఏ ఓ గారికి, కమిషనర్కి, పోలీసు వారికి, స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి కి వినతి పత్రాలు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో నాలుగు గ్రామాల పెద్దలు, మహిళలు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నగరంలో ఉన్న అన్ని పార్కులు ఉదయం నుంచి తెరవాలి

కాకినాడ, మే 8: కాకినాడ నగరంలో ఉన్న పార్కులు ఉదయం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు తెరవాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ సభ్యుడు పితాని రాము ఇన్చార్జ్ జాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాలకు సోమవారం స్పందన కార్యక్రమంలో వినతిపత్రాన్ని అందించారు.

ఈ సందర్భంగా పితాని ఆ లేఖలో వేసవి శెలవుల వల్ల విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో సేద తీరేందుకు పార్కులను తెరవాలని కోరారు. అలాగే ఇతర సుదూర ప్రాంతాల నుంచి శెలవుల సందర్భంగా బంధువుల ఇళ్లకు వచ్చినప్పుడు కూడా ఆ పిల్లలకు ఆహ్లాదం తీర్చేందుకు పార్కులకు తీసుకెళ్లేందుకు వీలుగా కూడా ఉంటుందని చెప్పారు. అసలే ధరలు ఆకాశంకు అందుతున్న తరుణంలో అందుబాటులో ఉన్న పార్కులు తెరిపిస్తే పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల పిల్లలకు ఊరట లభిస్తుందని రాము చెప్పారు. అలాగే పార్కుల వద్ద అక్రమ వసూలు చేస్తున్నారని, ఆ చుట్టూ ఉన్న దుకాణాల్లో అధిక ధరలకు వస్తువులు, తినుబండారాలను అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నారని దాన్ని కూడా అరికట్టాలని రాము తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

## ఆనంద నిలయం దృశ్యాలు..

భక్తులందరికీ తెలుసు. అయినప్పటికీ ఇలా చేయడం బాధాకరం. సీసీటీవీల ద్వారా భక్తుడిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటాం. తితిదే ఈవో ధర్మారెడ్డి ఆదేశాల మేరకు ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తాం” అని సీవీఎస్ఓ తెలిపారు.

## నేటి నుంచి 'జగనన్నకు చెబుదాం'

తపనతో జగనన్నకు చెబుదాం వైఎస్ జగన్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుకోవడంలో మీకు ఏమైనా ఇబ్బందులున్నా వైఎస్సార్ పెన్షన్ కానుక అందుకోవడంలో ఏమైనా సమస్యలు ఉన్నా, రేషన్ కార్డు వంటివి పొందడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైనా రైతన్నలకైనా, అక్కచెల్లెమ్మలకైనా, అవ్వాతాతలకైనా, మరెవరికైనా ప్రభుత్వ సేవలు పొందడంలో ఏమైనా అవాంతరాలు ఎదురైనా వైఎస్సార్ ఆరోగ్యశ్రీ సేవలు అందుకోవడంలో ఏమైనా సమస్యలున్నా రెవెన్యూ రికార్డులకు సంబంధించి ఏమైనా సమస్యలున్నా ప్రభుత్వ సేవలకు సంబంధించి మరే ఇతర వ్యక్తిగత ఇబ్బందులున్నా ప్రభుత్వ సేవలకు సంబంధించి ఇలాంటి ఏ సమస్య పరిష్కారానికైనా జగనన్నకు చెబుదాం 1902

మీ సమస్యకు పరిష్కారం ఎలా జరుగుతుందంటే..

1. మీ సమస్యను చెప్పేందుకు 1902 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయండి
2. కాల్ సెంటర్ ప్రతినిధితో మీ సమస్యను చెప్పండి
3. మీ ఫిర్యాదును నమోదు చేసుకుని (యువర్ సర్వీస్ రిక్వెస్ట్) ఐడీని కేటాయిస్తారు
4. ఎప్పటికప్పుడు మీ అర్జీ స్టేటస్ గురించి ఎస్ఎంఎస్ ద్వారా మీకు అప్‌డేట్ అందుతుంది
5. సమస్య పరిష్కారం తర్వాత ప్రభుత్వ సేవలపై మీ అభిప్రాయాన్ని పంచుకోండి అవగాహన ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలు తెలుసుకునేందుకు వీలు కల్పించడంతో పాటు వారి నుండి ఫిర్యాదులు స్వీకరించి సత్వర పరిష్కారం అందించడం

ఫిర్యాదు స్టేటస్

ఐవీఆర్ఎస్, ఎస్ఎంఎస్ ద్వారా పౌరులు ఎప్పటికప్పుడు తమ ఫిర్యాదుల స్థితిని, వాటి పరిష్కారం గురించి తెలుసుకునే సౌకర్యం

పరిష్కారం

అనేక సమస్యలకు అత్యున్నత స్థాయిలో పరిష్కారం, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్‌లతో పాటు ప్రత్యక్షంగా ముఖ్యమంత్రి కార్యాలయం పర్యవేక్షిస్తుంది

వ్యక్తిగా మీకు ఎదురయ్యే సమస్యల పరిష్కారాన్ని ఇంకా మెరుగుపరిచేందుకు చేస్తున్న ప్రయత్నం ఈ వేదిక, మీకు ఎదురయ్యే సామూహిక సమస్యల (కమ్యూనిటీ గ్రీవియెన్సెస్) పరిష్కారానికి ఎన్‌ఆర్‌ఈజీఎస్, జీజీఎంపి డిపార్ట్‌మెంట్ బడ్జెట్ ఎలాగూ ఉన్నాయి.

## డ్రగ్స్ వద్దు చదువే ముద్దు



ఉద్దేశంతో కళాశాలకు రావడం జరిగిందని తెలిపారు. మాదక ద్రవ్యాలు వాడటము వలన ఆరోగ్యం పాడవంతో పాటు, కుటుంబ సభ్యులతో ప్రేమసంబందాలు తగ్గిపోతాయని, ఆర్థిక ఇబ్బందులు మొదలవుతాయని తెలిపారు . ముఖ్యంగా యువత డ్రగ్స్ దూరంగా ఉంటూ మంచి భవిష్యత్తుకు బాటల వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు అడిగిన సందేహలను నివృత్తి చేస్తూ చట్టాలపైన అవగాహన కల్పించారు. డాక్టర్.వి.మధుసుధనరావు మాట్లాడుతూ విజ్ఞాన్ కళాశాలలో ఇప్పటివరకు డ్రగ్స్ కేస్స్ లేవని, విద్యార్థులు అందరికీ డ్రగ్స్ పైన పూర్వ అవగాహన ఉందని అలాగే నగర సి.పి ఒక బాధ్యతగా తీసుకొని కళాశాలకు వచ్చి విద్యార్థులకు అవగాహన కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.డా.జె.సుధాకర్ ప్రినిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి డ్రగ్స్కు దూరంగా ఉంటూ ఎమోషనల్ ఇంటెలిజెన్స్ పెంచుకుంటూ మంచి భవిష్యత్తుకు బాట వేసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమం నందు చివరిగా యాంటి డ్రగ్ అండ్ గంజాయి కాంపెయిన్ యొక్క గోడ పత్రికలను సభాముఖముగా విడుదల చేశారు. అనంతరం కార్యక్రమ ఉద్దేశ్యం తెలుసుకున్న విద్యార్థులు మరియు వారి తల్లి దండ్రులు నగర పోలీసులకు, కాలేజీ యాజమాన్యానికి తమ హర్షం తెలియజేసారు.

## పోతిన ప్రసాద్ ఆధ్వర్యంలో చలివేంద్రం




మధురవాడ (విజయభాను న్యూస్) : అనూష క్యాటరింగ్ సప్లయర్స్ అధినేత 6వ వార్డు వైసిపి జనరల్ సెక్రటరీ పోతిన ప్రసాద్ ఆధ్వర్యంలో వారి కార్యాలయం వద్ద మజ్జిగ చలివేంద్రాన్ని సోమవారం నాడు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానికులకు, పాదచారులకు, వాహన దారులకు చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పెరుగుతున్న ఎండలు దష్ట్యా, పాదచారులు, ప్రయాణికులు, ఈ ప్రాంతీయుల దాహార్తిని తీర్చేందుకు వీలుగా మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఏటా మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని, కార్యక్రమానికి సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అనూష క్యాటరింగ్ సప్లయర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## కర్ణాటక 'సార్వభౌమత్వం' పిలుపుపై దుమారం..

ఆరోపించింది.‘భారత్‌లో కర్ణాటక ముఖ్యమైన రాష్ట్రం. ఒక రాష్ట్ర సార్వభౌమాధికార పరిరక్షణకు కోసం పిలుపునివ్వడం.. వేర్పాటువాద పిలుపుతో సమానం. ఇది విపరీత పరిణామాలకు దారితీస్తుంది’ అని భాజపా పేర్కొంది. దేశ సార్వభౌమాధికారం, ఐక్యత, సమగ్రతలను కాంగ్రెస్ పార్టీ ఉల్లంఘించిందని ఆరోపిస్తూ.. పార్టీ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని, ఎన్నికల నియమావళికి అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని ఈసీని కోరింది. సోనియా గాంధీపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి, శిక్షార్హమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజే అభ్యర్థించారు. కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ తదితర భాజపా నేతలతో కలిసి ఈ లేఖను ఈసీ అధికారులకు సమర్పించారు.

## వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించండి

కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ మాట్లాడుతూ వినతుల పరిష్కారం పై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలను మెరుగుపరచుకొని పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. స్పందన కార్యక్రమంలో స్వీకరించే ప్రతి దరఖాస్తును 24 గంటల్లో ఓపెన్ చేసిపరిష్కరించడమా లేదా తిరస్కరించడమా అనే అంశాలపై వివరణ ఇవ్వాలని తిరస్కరించదలిస్తే సరైన కారణాలు తెలపాలన్నారు. పెండింగ్ దరఖాస్థులపై సమీక్షించి సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రెవెన్యూ వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ నెల 9వ తేదీన జగనన్నకు చెపుదాం అనే కార్యక్రమం ప్రారంభిస్తున్నామని తెలిపారు అనంతరం ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విశాఖపట్నం వారు 12 వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు హెచ్ సి ఎల్ టెక్నాలజీస్ అందిస్తున్న టెక్ బి ప్రోగ్రాం గోడపత్రికను జాయింట్ కలెక్టర్ ఆవిష్కరించారు.

# శ్రీశ్రీశ్రీ బోడకొండమ్మ తల్లి జాతర మహోత్సవాల తేదీలు ఖరారు



కొయ్యూరు (విజయభాను న్యూస్) : ఏజెన్సీ ముఖద్వారమైన ఆరాధ్య దేవత డౌనూరు శ్రీశ్రీశ్రీ బోడకొండమ్మ తల్లి జాతర మహోత్సవాల సందర్భంగా పండగ తేదీలను ఖరారు చేయడం జరిగింది. జూన్ 6, 7, 8 తేదీల్లో ఘనంగా పండగ నిర్వహించడానికి గ్రామ పెద్దలు బోనంగి అప్పారావు, ప్రసాద్ మాస్టారు, కొంపకొట్టి అప్పారావు, గొర్లె బాలరాజ్ సురేష్ పట్నాయక్, కూలే పోతురాజు గ్రామ పెద్దలు ప్రజలు మహిళలు యూత్ కలిసి నిర్ణయించారు. ఈ పండగ సందర్భంగా యువకులు చెడు వచనాలకు దూరంగా ఉండాలని, గత 30 సంవత్సరాల క్రితం నుండి యువతను ప్రోత్సహిస్తూ క్రీడల్లో ముందుకు తీసుకువెళ్లిన స్వర్గీయులు కీర్తిశేషులు కోనేపు బాలెస్ జ్ఞాపకార్థంగా తన కుమార్తె అయిన రమాదేవి మనవడు జగదీష్ మనవరాళ్లు మౌని, సౌజన్య యువతకు ఆదర్శంగా తీసుకొని వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు.

మొదటి బహు మతి 10000 రూపాయలు రెండవ బహుమతి 5000 రూపాయలు, షీల్డ్ ఇవ్వడం జరుగు తుందన్నారు. మరెన్ని వివరాలకు 9492 912586కు సంప్రదించాలన్నారు.

# వాహనాలు తనిఖీ



వాహనాలు తనిఖీచేస్తున్న సీఐ రవికుమార్

రాజాం (విజయభాను న్యూస్) : రాజాం పట్టణంలో శ్రీకాకుళం రోడ్డులో అన్నపూర్ణ రైస్ మిల్లు వద్ద వాహనాలను రాజాం పట్టణ సీఐ రవికుమార్ సోమవారం తనిఖీచేశారు. ఎటువంటి కాగితాలు లేకుండా వాహనాలు నడుపుతున్న చోదకులకు అపరాధరుసుం విధించారు. డ్రైవింగ్ నిబంధనలు వెల్లడించారు.

# అమృతపురంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం

## - మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి



సబ్బవరం, విజయభాను న్యూస్: సబ్బవరం మండలం, అమృతపురం గ్రామ పంచాయతీలో ఆదివారం రాత్రి మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యంలో టిడిపి సీనియర్ నాయకులు, గండి ముత్యాల నాయుడు అధ్యక్షతన నిర్వహించిన ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకుంటూ ప్రజలకు వైసీపీ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ప్రజలంతా కలిసి తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గండి రవికుమార్, మాజీ మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు గండి ముత్యాలయుడు, మాజీ ఎంపీపీ గండి దేముడు బాబు, మాజీ ఆర్ ఏ సి ఎస్ చైర్మన్ కోటాన అప్పారావు, గవర అప్పారావు, టిడిపి బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి రేసిపూడి రమణ, సబ్బవరం సర్పంచ్ దెడ్డం ప్రసాదరావు, ఎంపిటిసి ఎస్ అప్పలరాజు, అక్కిరెడ్డి దుర్గి నాయుడు, గండి దేముడు ,పెందుర్తి నియోజకవర్గం వాణిజ్య విభాగం అధ్యక్షుడు భోకం సత్యనారాయణ (కోకో కోల), పెందుర్తి నియోజకవర్గం బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లెక్కల అప్పలనాయుడు, బాటజంగాలపాలెం సర్పంచ్ పడాల వెంకటరమణ, ఆకుల గణేష్,, టిడిపి సీనియర్ నాయకులు, గండి నారాయణ బాబు ,బోకం శ్రీరామ్ మూర్తి, టిడిపి కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# మేడే వారోత్సవాలు ముగింపు కార్యక్రమం

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : మేడే వారోత్సవాలు ముగింపు ఉత్సవాలు భీమిలి జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్కె ఎస్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు పుట్టిన ఈ ప్రాంతంలో చిట్టివలస జ్యూట్ మిల్ పరిశ్రమని కాపాడలేకపోవడం ప్రభుత్వాలు చేతకాని తనానికి నిదర్శనమనీ అన్నారు. ఒకపక్క కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర ధరలు గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు పెంచుతూ ప్రజలు నడ్డి విరుస్తున్నారని, రాబోయే రోజుల్లో ఐక్య పోరాటాలు ఒకటే మార్గమని ఆయన కార్మికులకు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు భీమిలి జోన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ ఎస్ ఎన్ మూర్తి, రవ్వ నర్సింగరావు, భీమిలి జోన్ కమిటీ నాయకులు అప్పలనాయుడు, సిహెచ్ అప్పారావు, ముద్దాడ రాము, వళ్ల నాగరాజు, నేలత రాము, పెంట రాజు, నమ్మి నాయుడు, వెంకటలక్ష్మి, నాగరాణి, రమణ, బాబాజీ, సూర్య నారాయణ, పోతురాజు, రామకృష్ణ ప్రజానాట్యమండలి కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా అల్లూరు వర్ధంతి సందర్భంగా అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# రెడ్ క్రాస్ ద్వారా సేవలు మరింతగా విస్తృత పరుస్తాం



జాన్ హేన్రీ డ్యునాంట్ చిత్ర పటానికి నివాళులు

రాజాం (విజయభాను న్యూస్) : రాజాంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో రెడ్ క్రాస్ సేవలు మరింత విస్తృతం చేస్తామని రాజాం రెడ్ క్రాస్ ప్రతినిధులు కొత్తా సాయిప్రశాంత్ కుమార్, పెంకి చైతన్యకుమార్ లు అన్నారు. ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ సందర్భంగా రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జాన్ హేన్రీ డ్యునాంట్ చిత్ర పటానికి రాజాంలో నివాళులు అర్పించారు. రాజాం ప్రాంతంలో రెడ్ క్రాస్ ద్వారా చేసిన రక్త దాన శిబిరాలు, నేత్ర దానం, అవయవ దానం, మొక్కలు నాటే కార్యక్రమాలు, వైద్య శిబిరాలు, చలివేంద్రం ఏర్పాటు వంటి విషయాలు వివరించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తామని ఈసందర్భంగా తెలియజేశారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ పి. విజయ భాస్కర్, ఎంపీడీఓ బి. శంకరరావు, రూరల్ సి ఐ ఉపేంద్ర, పెంకి గౌరీశ్వర రావు, మొటివేషనల్ స్పీకర్ బూరాడ శివకృష్ణ, వంజరాపు ఈశ్వరరావు, అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.

# రేపు పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్ష

భీమునిపట్నం: విజయభాను న్యూస్ : పాలిటెక్నిక్ లో ప్రవేశంకోసం పాలీసెట్ ఎంట్రన్స్ పరీక్ష రేపు భీమిలి పరిధిలో ఆరు సెంటర్స్ లో జరుగుననీ భీమిలి ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. ఇప్పటికే ఈ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినట్లు చెప్పారు. ఈ పరీక్షకు 950 మంది విద్యార్థులు హాజరు అవుతున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హెచ్ బి పెన్సిల్, బ్లూ/బ్లాక్ ఇంకు పెన్, ఎరాజర్,షార్ప్ నర్ , హాల్ టికెట్, ఏదైనా గుర్తింపు పత్రం(ఆధార్ ) తెచ్చుకోవలెననీ అన్నారు. ఉదయం 10నుంచి 1గంట వరకు పరీక్ష నిర్వహించ బడుననీ చెప్పారు. పరీక్ష కు హాజరయ్యే విద్యార్థులును ఉదయం10 గంటలకు పరీక్ష హాల్లోకి అనుమతించబడుదురనీ అన్నారు.

# ఆలయం పునః నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అదీప్ రాజ్



సబ్బవరం, విజయభాను న్యూస్ : సబ్బవరం మేజర్ పంచాయతీ శివారు ఆదిరెడ్డిపాలెం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పరదేశిమాంబ అమ్మవారి గుడి పునఃనిర్మాణం ఆదివారం ఉదయం శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. జిల్లా వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు కోటానరామ్ ఆధ్వర్యంలో జరిగిన శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజు, మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం మండలం ఎంపీపీ బోకం సూరి కుమారి, రామునాయుడు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ తుంపాల అప్పారావు, జిల్లా బిసి సెల్ అధ్యక్షులు కోటాన రాము, మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు, మండల జెసిఎస్ అధ్యక్షులు సబ్బవరపు ముత్యాలయుడు, సబ్బవరం టు ఎంపీటీసీ బైలిపూడి దేముడుబాబు ,పిఎసిఎస్ అధ్యక్షులు కాపుశెట్టి శేషు బాబు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పాలిసెట్టి సురేష్ రాజ్, వైసిపి సీనియర్ నాయకులు సబ్బావరపు నారాయణ మూర్తి, గోర్లి అచ్చంనాయుడు, మండల లక్షణ ,బలిరెడ్డి కనకరాజు, బోను నాయుడు, బైలపుడి దేమూడు బాబు, పల్ల కృష్ణ, యడ్ల నాయుడు, బంతికొళ్ల పద్మ, నియోజక వర్గ సోషల్ మీడియా అధ్యక్షులు బాబు, , గ్రామ పెద్దలు ఆదిరెడ్డి రమణ, కోటాన అప్పారావు, గొంప దేముడు, సచివాలయం కన్వీనర్లు ,గ్రామ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# దళిత అధికారుల పై వేధింపులు

## _ భీమ్ సేన నేత రవి సిద్దార్థ





విశాఖపట్నం, విజయభాను న్యూస్ : రాష్ట్రంలో దళితులు ఏ హెూదాలో ఉన్న కులం కారణంగా వివక్షకు గురి అవుతున్నారు అని భీమ్ సేన వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి ఎం. రవి సిద్దార్థ పేర్కొన్నారు. ఆయన సోమవారం రేసపు వానిపాలేం లో గల అంబేడ్కర్ భవన్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. స్వయం గౌరవంతో విధి నిర్వహణలో అధికారులు అనేక అవమానాలకు, గురి అవుతున్నారు అన్నారు. కడప జిల్లాలో అచ్చెన్న హత్య నేపద్యాల నుంచి నిత్యం ఎక్కడో ఒక చోట వేధింపులు తప్పడం లేదు అని విచారం వ్యక్తం చేశారు. అలాగే, జీవీఎంసీ కమీషనర్ గా విధులు నిర్వహించిన రాజాబాబు (ఐఏఎస్) వరకు అందరూ దీనిలో బాధితులేఅని తెలిపారు. దళితులు అధికారులు గా ఉన్న నేపద్యంలో వాళ్ళపై అవినీతి ఆరోపణలు చేస్తూ, మానసిక ఒత్తిడికి గురిచేస్తున్నారని, ఇదొక రకమైన ఎట్రాసిటీ అని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాను అన్నారు. మీడియా సమావేశంలో భీమ్ సేన అధ్యక్షుడు జే. ఓంకార్ వేంకటేశ్వర రావు, ఉపాధ్యక్షులు జీ.శివకుమార్, సీ హెచ్.శ్రీకాంత్, ప్రసాద్ మాస్టర్, కోశాధికారి ఎం.పైడిరాజు, వీరన్న, రాము, సర్వేశ్వర రావు, అప్పల రాజు తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి నీడీ వెల్ఫర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి నీడీ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో ఎఎస్ రాజా బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో ఆదివారం సన్ స్కూల్ లో 22 వ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎన్ డబ్ల్యు అధ్యక్షుడు కైతాల శ్రీనివాసరావు మాట్లాడుతూ కోవిడ్ ప్రారంభమయినప్పటి నుంచి రక్తం కొరత ఎక్కువగా ఉందనీ ఆ కొరతను భర్తీ చేయడానికి భీమిలి నీడీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేసవిలో తరుచూ ఈ రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతీసారి నిర్వహించిన ఈ రక్తదాన శిబిరం లో యువత అధికసంఖ్యలో పాల్గొని రక్తదానం చేస్తున్నారనీ అన్నారు. ఇక్కడ ఎవరికీ రక్తం అవసరం అయిన వెంటనే వారికి డోనర్ కార్డులు ఇవ్వడం జరిగుతుందని చెప్పారు. ఈ రక్తదాన శిబిరం శిబిరం లో కైతపిల్లి కుమారులు కైతపిల్లి భరద్వాజ్,కైతపిల్లి లీలా రాజ్ తో పాటు 66 మంది రక్తదానం చేసారనీ అన్నారు. రక్తదానం చేసిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతు వారికి బ్లిస్ క్యాటరింగ్ మేనేజింగ్ డైరెక్టర్ లక్ష్మీ లావణ్య బహుమతులుఅందజేశారు. ఈ కార్యక్రమంలో బిఎన్ డబ్ల్యు సభ్యులు ఆదిమూలం నాగరాజు,ఎం. సూర్య శ్రీనివాస్,అడిదం కిషోర్,కాళ్ళ సన్నీ ,రాజేటి బసవ కృష్ణమూర్తి,డాక్టర్ ముమ్మిడి శెట్టి ఆదిత్య,వెంపాడ శ్రీనివాస్ రెడ్డి,రమణ ప్రసాద్,వాండ్రాసి సతీష్,కోరాడ రమణ,ఎఎస్ రాజా బ్లడ్ బ్యాంకు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అపూర్వ, మేనేజర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# జాయింట్ కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి 33వ వార్డు క్లస్టర్ ఇన్‌చార్జ్ తిరుమల దేవి చక్రవర్తి



విశాఖపట్నం, విజయభాను న్యూస్ : జీవీఎంసీ 33వ వార్డు నుంచి వెంకటేశ్వర మెట్టు మీద ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం సర్వే నంబర్ 1450 పై ...130 సంవత్సరాలు పైన రిజిస్ట్రేషన్ డాకుమెంట్స్ తో అక్కడ ప్రజలు జీవిస్తున్న ఆ యొక్క స్థలాలు మావని దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు వేధించడంపై ఈరోజు స్పందనలో విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె ఎస్ విశ్వనాథన్ గారిని కలిసి మా వేదన విన్నవించడం జరిగింది. ఇదివరకు లో 2002 సంవత్సరంలో ఎరుకల వీధిలో సులభ కాంప్లెక్స్ ఉండేది దుర్వాసన వస్తుందని చుట్టుపక్కల ప్రజలకు ఇబ్బందిగా ఉంటే దానిని కార్పొరేషన్ వారు పడగొట్టిన వెంటనే దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు ఆ స్థలం మాదని బోర్డు పెట్టడంపై కార్పొరేషన్ కమిషనర్ గారుకి నేను ఫిర్యాదు చేయగా అనంతరం కార్పొరేషన్ వారు నేను చేసిన చేసిన పోరాటం వల్ల ఆ స్థలం మాధని మీది కాదని వారికి నోటీస్ ఇచ్చి ఎండోమెంట్ వారితోనే ఆ బోర్డుని తొలగించిన వైన్యంపై అప్పటి లో కార్పొరేషన్ వారు నాకు ఎండోమెంట్ వారికి పంపించిన నోటీసు లెటర్ ని కూడా మీకు జతపరుస్తున్నాను.. వెంకటేశ్వర మెట్టు మీద ఏ స్థలం ఖాళీగ ఉంటే ఆ స్థలంలో బోర్డు పెట్టడం ఎండోమెంట్ వారికి రివాజ్ అయిపోయింది. ఈరోజు స్పందన లో కలెక్టర్ గారిని కలిసి గతంలో తెలుగుదేశం పార్టీ తరఫు నుంచి నేను చేసిన పోరాటం యొక్క ప్రెస్ కటింగ్స్, వివిధ అధికారులతో నేను కలిసిన ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా మీకు జతపరుస్తున్నాను. నేను కలెక్టర్ గారికి సమర్పించిన సమాచారం అంతయు ఈ యొక్క లెటర్ లో ఉన్నది మీరు చూడవలసిందిగా కోరుచున్నాను. అంతట జాయింట్ కలెక్టర్ స్పందించి ఎండోమెంట్ కమిషనర్ గారిని పిలిపించి నేను నెక్స్ట్ వీక్ మీటింగ్ పెడతాను దీని ఫైల్ అంతా సిద్ధం చేసి నా దగ్గర తీసుకు రావాల్సిందిగా ఆయనకు చెప్పి మీ సమస్య త్వరలో పరిష్కారం చేస్తానని మాతో చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ను కలిసిన వారు విశాఖజిల్లా పార్లమెంటు పార్టీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి మరియు టిడిపి రాష్ట్ర బిసి గవర సామాజిక వర్గం సాధికారక సమితి సభ్యురాలు తిరుమల దేవి .

# స్పందన కార్యక్రమంలో 8 అర్జీలు

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జీ వి ఎం సి భీమిలీ జోనల్ కార్యా లయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంకు 8 అర్జీలు వచ్చినట్లు భీమిలి జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. వీటిలో పట్టణ ప్రణాళిక విభాగంనకు- 2,ఇంజనీరింగ్ విభాగానికి - 5, రెవెన్యూ విభాగానికి -1 వచ్చినట్లు చెప్పారు .తదుపరి చర్యలకు సంబంధిత శాఖాధిపతులకు పంపడం జరిగిందనీ ఆయన అన్నారు.

### నాలుగవ వార్డ్ కార్పొరేటర్ డి. కొండబాబు పారిశుద్ధ కార్మికులకు సబ్బులు, కొబ్బరినూనె అందజేత

భీమునిపట్నం, విజయభాను న్యూస్ : జీవీఎంసీ నాలుగో వార్డ్ లో చేపల ఉప్పాడ సచివాలయం వద్ద సోమవారం జీ వి ఎం సీ 4వ వార్డు పారిశుద్ధ కార్మికుల కు డి. కొండబాబు , కార్పొరేటర్ చేతుల మీదుగా సబ్బులు, కొబ్బరినూనె, అందజేశారు.

# విజయభాను సంపాదకీయం

## సమస్యలపై మరింత చిత్తశుద్ధితో సాగాలి !

స్వరాష్ట్రం సాధనతో పాటు ..తెలంగాణ పునర్నిర్మాణలంలోనూ ఎన్నో అద్భుత ఘట్టాలు ఆవిష్కృతం అవుతున్నాయి. అయితే అందులో కొన్ని డాంబికాలు లేదా అసత్యాలు ఉన్నా..తెలంగాణ గతంకన్నా భిన్నంగా ముందుకు సాగుతోందని చెప్పవచ్చు. ఇదే సందర్భంలో ప్రజలు ఆందోళన చెందుతున్న వివిధ అంశాలపైనా నిక్కచ్చిగా వ్యవహరించాల్సింది. ఉమ్మడి ఎపితో పోలిస్తే ఇప్పుడున్న తెలంగాణ వేయిరెట్లు బెటర్ చెప్పుకోవాల్సిందే. కెసిఆర్‌పై వస్తున్న అవినీతి ఆరోపణలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని ఒకే గాటన కట్టి చూడరాదు. అవినతికి సంబంధించి ఆధారాలు ఉంటే చూపాలి. నిగ్గు తేల్చాలి. ఇకపోతే విడివడ్డ ఎపిలోతో కూడా సమస్యలను రాజకీయ కోణంలో కాకుండా స్నేహపూర్వక వాతావరణంలో పరిష్కరించు కోవాలి. నదీజలాలు కావచ్చు..ఆస్తుల పంపిణీ కావచ్చు..సమస్యలు ఏవైనా చర్చలకు ఆస్కారం ఉండాలి. ఎపి ప్రభుత్వం కూడా కూర్చుని సమస్యలను పరిష్కరించుకనే మార్గాలన వెదకాలి. నదీజలాలు, విద్యుత సమస్యలు తదితర అంశాలను చర్చించుకోవడం మంచిది. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి అనేక ఘట్టాలు ఉన్నాయి. కాళేశ్వరం ఎత్తిపోతలతో పాటు.. మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, రంగనాయక సాగర్ జలాశయాల నిర్మాణం అతిపెద్ద విజయంగా చూడాలి. వ్యవసాయకంగా ఇవి ఎంతో కీలకభూమిక పోషించేవిగా ఉన్నాయి. మిసన్ భగీరథ, మిషన్ కాకతీయలో అతిశయోక్తులు ఉన్నా..అందులో కూడా కొంత నిజం ఉంది. ఇంటింటికి తాగునీరు వ్యవస్థ అన్నది ఇంకా పూర్తి కాలేదు. దీనిని ప్రభుత్వం చిత్తశుద్ధితో ఒప్పుకోవాలి. అలాగే చెరువుల పూడికతీత కూడా పెద్ద ఎత్తున ప్రచారం జరిగినంతగా కదలిక లేదు. ఇందులోను అవకతవకలు ఉన్నాయి. వీటిని పరిష్కరించుకోవాలి. నగరంలో ఫ్లై ఓవర్ల నిర్మాణం,రోడ్ల ని÷–మాణంతో ట్రాఫిక్ చిక్కులు తగ్గాయని చెప్పాలి. 9 ఏళ్లలో ఎంత చేయాలో అంతకుమించి చేశారనే చెప్పాలి. ఇకపోతే సచివాలయ నిర్మానంతో మహోజ్వల ఘట్టం ఆవిష్కృతమైంది. సచివాలయాన్ని నిర్మిం చాలన్న సంకల్పంతో ఎన్నో ఆటెపోటుల్ ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎక్కడ నిర్మించాలన్న దానిపైనా తర్జన భర్జనలు జరిగాయి. అసెంబ్లీని కూడా అధునాతనంగా నిర్మించాలన్న సంకల్పం కెసిఆర్ వ్యక్తం చేశారు. అలాగే అధునాతన కళాభారతి నిర్మాణం కూడా సాకారం కావాల్సి ఉంది. మొత్తంగా సచివాలయ నిర్మాణం చరిత్రలో నిలిచిపోయేలా అత్యాధునిక వసతులతో నిర్మించి.. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాల యంగా నామకరణం చేసి.. సీఎం కేసీఆర్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం ముఖ్యమంత్రితో పాటు మంత్రులం దరూ తమ ఛాంబర్లలో కొలువుదీరారు. కీలక దస్త్రాలపై సీఎం కేసీఆర్, మంత్రులు సంతకాలు చేశారు. ముఖ్యంగా కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఫైలుపై ముఖ్యమంత్రి తొలి సంతకం చేయడంతో ఆ ఉద్యోగుల్లో ఆనందం వెల్లివిరిసింది. డబుల్ ఇండ్ల మార్గదర్శకాలు, బల్దియా పరిధిలో ధూపదీప నైవేద్య పథకం అమలు ఫైళ్లపై ఆయా శాఖల మంత్రులు సంతకాలు పెట్టగా.. ఈ సందర్భంగా అర్చక సంఘాల నేతలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. సొంతింటి కల సాకారం చేసుకోబోతున్న పేదల్లో సంతోషం వ్యక్తమైంది. ఇక ట్యాంక్‌బండ్ పరిసరాల్లో సందడి నెలకొంది. సాగర్‌లో సెక్రటేరియట్ నమూనాతో భగీరథ బోటు సందర్శకు లను కనువిందు చేసింది. రాత్రి వేళ..ఆకాశంలో బాణాసంచా మిరుమిట్లు గొలిపితే.. రంగురంగుల విద్యుద్దీ పాల కాంతులతో పాలనా సౌధం దేదీప్యమానంగా వెలిగిపోయింది. తెలంగాణ పునర్నిర్మాణంలో ఇవన్నీ కూడా భాగమే. ఇదే విషయాన్ని కెసిఆర్ తన ప్రసంగంలో స్పష్టం చేశారు. అలాగే ప్రత్యేక రాష్ట్రంగా తొమ్మిదేండ్లలో తెలంగాణ పయనాన్ని సూటిగా, నీటుగా, దీటుగా, ఘాటుగా నివేదించారు. దశాబ్దాలపాటు దారిద్యాన్ని అనుభవించిన తెలంగాణ తొమ్మిదేండ్లలోనే సంపన్న రాష్ట్రంగా ఎలా అవతరించిందో ముఖ్యమంత్రి వివరించే ప్రయత్నం చేశారు. ఇక ఎవరు అవునన్నా కాదన్నా విద్యతు సరఫరా విషయంలో దేశంలో తెలంగాణ రోల్ మాడల్ అని చెప్పక తప్పదు. అర్ధరాత్రి పొలాలకు వెళ్లి ప్రాణాలు పోగొట్టుకున్న దుస్థితి నుంచి.. పగటి పూటనే తెలంగాణ రైతు నీళ్లు పారించుకుంటున్నడు. కరెంట్ ఎప్పుడు వస్తుందో తెలియక జనరేటర్లు, ఇన్వర్టర్లు, కన్వర్టర్లతో గడిపిన దుస్థితి నుంచి నిరంతరాయ వెలుగులతో తెలంగాణ విరాజిల్లుతున్నది. చిన్నపెద్దా పరిశ్రమలకు నిరంతర విద్యుత్ ఊరటనిస్తోంది.అలాగే వైద్యరంగంలో గతం కన్నా ఎంతో పురోగతి సాధించాం. నలువైపులా సూపర్‌స్పెషాలిటీ దవాఖానలు, హెల్త్ యూనివర్సిటీ, మెడికల్ కాలేజీలతో వైద్యరంగం కొత్త పుంతలు తొక్కింది. 33 కొత్త జిల్లాలు, ప్రతి జిల్లాలో కొత్త కలెక్టరేట్లు, కొత్త జిల్లా పోలీస్ కార్యాలయాల ద్వారా పాలనా వికేంద్రీకరణ జరిగింది. నూతన పారిశ్రామి కవిధానం పెట్టుబడులను ఆకర్షింఏదిగా ఉంది. అన్నింటికి మించి యాదాద్రి ఆలయ పునర్నిర్మాణం నభూతో నభవిష్యత్ అన్నట్లుగా రూపుదిద్దుకుంది. ఇలా అనేక విజయాలు సాధించినా మరెన్నో అపజయాలు కూడా ఉన్నాయి. పేపర్ లీకేజీలు వంటి సమస్యలను అధిగమించాలి. దీనికి విమర్శలతో సమాధానం కాకుండా సమస్యకు కారకులైన వారిని గుర్తించిశిక్షించాలి. నిరుద్యోగ సమస్యకుచెక్ పెట్టాలి. దీనిని అతిపెద్ద సమస్యగా గుర్తించాలి. విమర్శలు ఎన్ని ఉన్నా..ఎలా ఉన్నా సమస్యలను అడ్రస్ చేయడంలో చిత్తశుద్ధి కూడా ముఖ్యమే. దానిని పరిష్కరించే క్రమంలో విమర్శలకు తావీయరాదు. ఎదురుదాడి విధానం సరికాదు. ఇది గుర్తెరిగా సస్యలను పరష్కరించే విధానం ముఖ్యం. పొరుగు రాష్ట్రం ఎపితో కూడా సఖ్యంగా ఉంటూ ముందుకు సాగాల్సిందే. అప్పుడే ఆమోదయోగ్య సిఎంగా కెసిఆర్ మరింతగా రాణిస్తారు.

## బేబీ కేర్ ను ప్రారంభించిన పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి



యానం విజయభాను : యానం కేంద్ర పాలిత ప్రాంతం యానం నియోజకవర్గంలో ఓల్డ్ ఏజ్ హోమ్ ఆధ్వర్యంలో వేసవి సెలవులలో చిన్నారుల సృజనాత్మకతను వెలికి తీసేందుకు పుదుచ్చేరి ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు నేతృత్వంలో మూడు సంవత్సరాల చిన్నారుల నుండి ఏడు సంవత్సరాల చిన్నారుల వరకు బేబీ కేర్ సెంటర్ ను ప్రారంభించిన మల్లాడి కృష్ణారావు. ఈ బేబీ కేర్ సెంటర్లో ప్రత్యేక టీచర్లచే చిన్నారులకు అర్థమయ్యే రీతిలో వారి ఆటపాటలతో పాటు వారి తెలివితేటలకు పదును పెట్టే విధంగా అక్కడి టీచర్లు తర్ఫీదు ఇస్తారు.

ఇంతే కాకుండా మల్లాడి సమ్మర్ కోచింగ్ క్యాంపులో భాగంగా వివిధ క్రీడల్లో ఆసక్తి ఉన్న చిన్నారులకు పలు క్రీడలను సంబంధించి కోచింగ్ ఇవ్వనన్నారు. ఈ కార్యక్రమంలో ఓల్డ్ ఏజ్ హోమ్ కోఆర్డినేటర్ పెసల గంగయ్య, మల్లాడి అభిమానులు, నాయకులు, కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## న్యూ ఇండియా పార్టీ ఆర్థిక స్వేచ్ఛ ఉద్యమంలో చేతులు కలపండి

– తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి




వెల్గటూరు /తెలంగాణ (విజయభాను న్యూస్) : న్యూ ఇండియా పార్టీ చేస్తున్న లిఆర్థిక స్వేచ్ఛ విజయసంకల్పయాత్రలి సోమవారం ధర్మపురి నియోజక వర్గం వెల్గటూరు మండలం చేరుకుంది ఈ సందర్భంగా వెల్గటూరు అంబేడ్కర్ చౌరస్తాలోని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పించి వీధులలో తిరుగుతు ఆర్థిక స్వేచ్ఛ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు డా. జే వి రాజుబాయ్ పటేల్, తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి, నాయకులు మోతె నరేష్ మాట్లాడుతు న్యూ ఇండియా పార్టీ చేస్తున్న ఆర్థిక స్వేచ్ఛ ఉద్యమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలి అని కోరారు. ప్రధానమైన నాలుగు పథకాలతో రాష్ట్రంలో దేశంలో ప్రతి ప్రజకు దేశఫలలాలు అందుతాయి అని తద్వారా పేదరికం లేని భారతదేశం నిర్మించవచ్చు అని అన్నారు.ఆధార్ కార్డు ఉన్న ప్రతి ప్రజకి నెలకు అయిదు వేల రూపాయలు అందించడం, వారిని వ్యాపారవేత్తలుగా పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడం, ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాలతో పాటు పారిశ్రామికంగా ఎదిగించడం కోసం పరిశ్రమలను స్థాపించి ప్రతి ప్రజను ఉద్యోగులుగా మార్చి వారిలో పనితత్వాన్ని పెంచి ఆ గ్రామాన్ని పారిశ్రామిక గ్రామంగా మార్చడం, ఎకరాకి సంవత్సరానికి పన్నెండు వేలు ఇస్తూ అయిదు ఎకరాలకు తక్కువగా ఉన్న ప్రతి కుటుంబానికి సంవత్సరానికి అరవై వేలు ఇవ్వడం లాంటి న్యూ ఇండియా పార్టీ విధానాల ద్వారా వ్యక్తికి,కుటుంబానికి, గ్రామానికి మరియు దేశానికి ఆర్థిక స్వేచ్ఛ స్వాతంత్ర్యం సిద్ధిస్తాయి అని తెలిపారు. ఇప్పటివరకు ఏలిన పాలకులు ప్రజలకి ఆర్థిక స్వేచ్ఛ అందించకుండా కల్లబొల్లి పథకాలతో ప్రజల్ని విభజించి పాలించడం తప్ప ప్రజలను బ్రతికిస్తూ ఎదిగించి ఆర్థిక స్వేచ్ఛతో పాలించినటువంటి దాఖలు లేవు అని ఎద్దేవా చేశారు. ప్రతి ప్రజకి ఆర్థిక ఫలాలు అందించే విధంగా జిమ్మదారితనంతో పాలించడం కోసం న్యూ ఇండియా పార్టీ ప్రజల ముందుకు వచ్చింది అని అన్నారు. పార్టీ సిద్ధాంతాల్ని పరిశీలించి రాబోయే ఎన్నికల్లో పార్టీని అధికారంలోకి తీసుకురావాలని న్యూ ఇండియా పార్టీ ప్రభుత్వాన్ని తెచ్చుకుంటేనే ప్రజలకి ఆర్థిక ఫలాలు అంది వారి భవిష్యత్తు బంగారు బాటగా పయనిస్తుందని ప్రతి ప్రజ బ్రతుకుతూ ఎదిగే పద్ధతి ఏర్పడుతుందని తెలియజేయడం కోసం ఊరూరా గడపగడప ఆర్థిక స్వేచ్ఛ విజయ సంకల్పయాత్ర చేస్తుంది అని అన్నారు.ఇట్టి యాత్రలో ప్రతి ప్రజా పాల్గొని న్యూ ఇండియా పార్టీ విధివిధానాలను అర్థం చేసుకొని ప్రజలే న్యూ ఇండియా పార్టీ నాయకులుగా నాయకత్వాన్ని చేపట్టి రేపటి రోజున అధికారాన్ని కైవసం చేసుకుని ప్రజలే పాలకులుగా కావాలి అని ఈసందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి , జనగామ లక్ష్మీనారాయణ కేంద్ర కమిటీ సభ్యులు శ్రీమతి గంటా భబిత, ఎం.గోపాల్ నాయకులు మోతె నరేష్ తదితరులు పాల్గొన్నారు.



భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు సోమవారం విశాఖ చేరుకున్నారు. పోర్టు గెస్ట్ హౌస్ వద్ద మాజీ ఉపరాష్ట్రపతికి పోర్టు కార్యదర్శి టి వేణుగోపాల్ సాదర స్వాగతం పలికారు.

## ఆర్బీకే సేవలపై రైతులకు అవగాహన కల్పించండి

*జిల్లా ప్రత్యేకాధికారి ఎపి ఐ ఐ సి ఎం.డి. ప్రవీణ్ కుమార్*



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్. పాడేరు.. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సేవలపై గిరిజన రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా ప్రత్యేకాధికారి, ఎపి ఐ ఐ సి ఎం డి ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం పాడేరు మండలంలో పర్యటించి మినుములూరు గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న సేవలు, సచివాలయం ద్వారా అందిస్తున్న పౌర సేవలను పారదర్శకంగా అందించాలన్నారు. గ్రామ సచివాలయం ద్వారా అందిస్తున్న సేవలపై ఆరా తీసారు. సచివాలయం సబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు. మినుములూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి రోగుల తో మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీసారు.ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలనివైద్యాధికారులను ఆదేశించారు. పి.హెచ్ సిలో గర్భవతులకు ప్రధాన మంత్రి సురక్షిత్ మాతృత్వ అభియాన్ పరీక్షలను పరిశీలించారు. మండలంలో ఎంత మంది తల్లులున్నారని అడిగి తెలుసు కున్నారు. గర్భవతులకు ప్రతీ నెలా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. నూరు శాతం ఆసుపత్రి ప్రసవాలు జరగాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, వెలుగు ఎపిడి వి. మురళి, జిల్లా పంచాయతీ అధికారి కొండల రావు, పి.హెచ్. సి. వైద్యాధికారి డా. ప్రవీణ్, పాడేరు తాహశీల్దార్ వి. త్రినాధరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్పందన నిర్వహించిన సీపీ త్రివిక్రమ్ వర్మ

– ఫిర్యాదు స్వీకరించి, సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించిన సిపి



విశాఖ క్రైమ్ (విజయభాను న్యూస్): నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ సి.యం.త్రివిక్రమ వర్మ ప్రతి సోమవారం జరిగే స్పందన కార్యక్రమం నగర పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించినారు. ఈ స్పందన కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్, డి.సి.పి(క్రైమ్స్) తో కలిసి నగర పోలీసు అధికారులు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పందన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ దినము జరిగిన స్పందన కార్యక్రమానికి 67 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా అందజేసినారు.సి.పి త్రివిక్రమ వర్మ ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాది దారులతో మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకొని ఫిర్యాదిదారుల సమస్యలను పరిష్కరించవలసినదిగా ఆదేశాలు ఇవ్వడమైనది.

స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## హెచ్ పి సి ఎల్ ఎల్ పి జి ప్లాంట్లో కాంట్రాక్టు కార్మికుడు మృతి



ములగాడ (విజయభాను న్యూస్ ): హెచ్పీసీఎల్ నూతన ఎల్పీజీ టెర్మినల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు కార్మికుడు మృతి చెందాడు. మల్కాపురం పోలీస్టేషన్ పరిధి హెచ్ పి సి ఎల్ ఎల్ పి జి లో జరిగిన ఈ ఘటన పై తోటి ఉద్యుగులు, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం....జీవీఎంసీ 60వ వార్డ్ శ్రీహరిపురం పవన్ పుత్ర నగర్ ప్రాంతానికి చెందిన పల్లా శ్రీధర్ (45) ఎల్ పి జి లో లోడింగ్ అన్ లోడింగ్ కాంట్రాక్టు కార్మికుడుగా గత 20ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్నాడు. యధావిధిగా సోమవారం విధులు నిర్వహిస్తుండగా హఠాత్తుగా స్పృహ కోల్పోయాడు. తోటి కార్మికులు హెచ్ పి సి ఎల్ యాజమాన్యానికి సమాచారం అందించడంతో చికిత్స కోసం హుటాహుటిన నగరంలోని హాస్పిటల్ కు తరలించగా మార్గమధ్యలోనే చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సమాచారాన్ని మృతుడు శ్రీధర్ కుటుంబానికి సమాచారమిచ్చి మృత దేహాన్ని కంపెనీ గేటు బయట ఉంచడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరై య్యారు. మల్కాపురం సి ఐ లూధరబాబు అద్వైర్యంలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

**మృతుడి కుటుంబానికి నష్టపరిహారం.........** యాజమాన్యం నిర్లక్ష్యం వలన తన భర్త చనిపోయాడంటూ భార్య రోదించగా బంధువులు న్యాయంకోసం ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న పశ్చిమ వైకాపా సమన్వయ కర్త ఆడారి ఆనంద్, మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పలు యూనియన్ సంఘాల నాయకులు నాగభూషణం, నక్కా లక్ష్మణరావు తదితరులు సంఘటన స్థలానికి చేరుకొని యాజమాన్యంతో కాంట్రాక్టు తో చర్చలు జరిపడంతో సుమారు 14లక్షలు, కుటుంబం లో ఒకరికి ఉపాధి ఇచ్చేందుకు యాజమాన్యం అంగీకరించినట్లు నాయకులు తెలిపారు. దింతో పాటు ఆడారి ఆనంద్ సొంత నిధులు 2లక్షలు, దహన ఖర్చులు క్రింద 20వేలు ఇస్తున్నట్లు ప్రకటించారు .



# గిడ్డి ఈశ్వరి విమర్శించే అర్హత వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజులమ్మకు లేదు



మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

కొయ్యూరు (విజయభాను న్యూస్) : గిడ్డి ఈశ్వరిని విమర్శించే అర్హత చింతపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జైతి రాజులమ్మకు లేదని కొయ్యూరు మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ రాజులమ్మకు అసలు రాజకీయ అవగాహన ఉందా అని ప్రశ్నించారు. కొయ్యూరు మండలం నల్గొండ పంచాయతీలో పలు సమస్యల మీద స్పందనలో ఆ గ్రామస్తులతో కలిసి ఫిర్యాదు చేసుకుంటే అంత బాధ ఎందుకన్నారు. అధికార పార్టీలో ఉండి రోడ్డు మేమే వేయిస్తామంటూ సవాల్ చేస్తున్నారన్నారు. మీ ఊరికి వెళ్లే రోడ్డు శంకుస్థాపన చేసి మూడు సంవత్సరాలు గడుస్తుందని, ఇప్పటికీ వేయలేదన్నారు. ఒక్క ఎనిమిది నెలల్లో మీ ప్రభుత్వం పోతుందని, ఇప్పుడు సవాల్ చేయడం ఎందుకన్నారు. తెలుగుదేశం పార్టీ వాళ్లు డీలర్లుగా మీలాగా అధికార పదవులు అనుభవిస్తూ ఎవ్వరు డీలర్లుగా చేయడం లేదన్నారు. వాళ్ళు డీలర్లుగా చేయడం వేరు ఒక అధికార పార్టీలో పదవిని అనుభవిస్తూ డీలర్‌గా చేయడం వేరన్నారు. గతంలో ఎప్పటినుంచో మీరు డీలర్‌గా చేస్తున్నారని, రాజకీయాలు చేస్తున్నారు కానీ మీ గ్రామంలో మీ మీద ఎవరైనా ఇప్పటి వరకు ఫిర్యాదు చేశారా మీరు కొద్దిగా రాజకీయ అవగాహన తెలుసుకొని మాట్లాడాలన్నారు. గిడ్డి ఈశ్వరి గురించి మాట్లాడే స్థాయి లేదన్నారు. నల్లగొండ రావణాపల్లి యూనిట్ ఇంచార్జ్ లోతా సింహాచలం మాట్లాడుతూ జైతి రాజులమ్మ మమ్మల్ని రోజుకొక వేషం వేసుకొని విమర్శిస్తున్నారని, మీరు ఎన్ని వేషాలు మార్చి ఈరోజు మీరు ఈ స్థాయికి వచ్చారో మీకు తెలియదా, కమ్యూనిస్టు పార్టీ గొడ్డేటి దేవుడు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఆయనతో కలిసి పనిచేశారని, తరువాత కాంగ్రెస్ పార్టీ అధి కారంలో ఉన్నపుడు మాజీ మంత్రి బాలరాజుతో కలిసి పని చేశారని, ఇప్పుడు వైసిపి పార్టీ భాగ్యలక్ష్మితో పని చేస్తున్నారన్నారు. ఇన్ని వేషాలు మార్చిన మీకు మమ్మల్ని విమర్శిచడం తగదన్నారు. ఇన్ని పార్టీలు మారి ఇంతమంది ఎమ్మెల్యేలతో కలిసి నల్లగొండ పంచాయతీని ఏం అభివృద్ధి చేశారో చెప్పండి మీరు అధికారంలో ఉన్న నాలుగు సంవత్సరాలలో ఒక్క ఇల్లు అయినా మన పంచాయితీలో కట్టించారా అన్నారు. ఇన్ని పార్టీలు మారి మీరు పదవులు తెచ్చుకున్నారు తప్ప ఈ గ్రామానికి చేసింది ఏమీ లేదన్నారు. ఈ కార్యక్రమంలో పల్లి అప్పారావు, మహిళలు కోనేపు అచ్చియ్యమ్మ, జంపా నాగమణి, జంపా రాజేశ్వరి, పల్లి కళ్యాణి, కొనకం గంగాయ్యమ్మ, రొబ్బా లక్ష్మి, వాకపల్లి రాజేశ్వరి, జంపా సబ్బయ్యమ్మ, సాల్పిరెడ్డి కన్నయ్యమ్మ, బచ్చలి సన్యాసమ్మ, పొట్టిక రాజులమ్మ, కాకర నూకరత్నం, కొనేపు రమణి, మహిళలు పాల్గొన్నారు.

# వెన్నెలపాలెంలో గడప గడపకు విశేష స్పందన



పరవాడ (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గౌ??శ్రీ వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పరవాడ మండలం వెన్నలపాలెం లో పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ నిర్వహించిన గడప గడపకు కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.ముందుగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు వెన్నలపాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, ఎంపీటీసీ వెన్నెల అరుణ కుమారి గారు, మండల జేసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు,పెందుర్తి మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పైల అప్పలనాయుడు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకు వెళ్లి వారికి గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నుండి అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని వివరిస్తూ ప్రతి అవ్వకు ప్రతి అక్కకు చెల్లెమ్మలకు ఉన్న కష్టాలను తెలుసుకోవడం జరిగింది.గడిచిన నాలుగేళ్లలో కోట్ల రూపాయలు వెచ్చించి, అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలుకు శ్రీకారం చుట్టడం జరిగింది అన్నారు.అర్హత కలిగిన ప్రజలకు సంక్షేమ పథకాల అందించడం గ్రామాలలో ప్రజలు కోరుకుంటున్న మౌలిక సదుపాయాలను కల్పించడమే అజెండాగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని అన్నారు. ప్రభుత్వం అందించాల్సిన సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది లేకుండా సంపూర్ణంగా అందించడం జరుగుతుందని ప్రజలందరూ తమకు అందుతున్న జగనన్న సంక్షేమ పథకాలు పట్ల ఎంతో సంతోషంగా వున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పరవాడ మండల ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ పైల సన్యాసిరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, పెందుర్తి నియోజకవర్గ ఇంచార్జి అన్నంరెడ్డి అజయ్ రాజ్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భగవాన్ జై రామ్,వైస్ ఎంపీపీ బూస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామరావు,మండలంలో గల సర్పంచ్ సిరిపురపు అప్పల నాయుడు, గొర్లి గోపి అమ్మలు, పెదిశెట్టి పూజ శేఖర్, కుంద్రాపు వరలక్ష్మి సీతారామయ్య, బందారు కల్పన రాజ్ శేఖర్,ఎంపీటీసీ లు గొర్లి వరలక్ష్మి ఎరుకు నాయుడు,సప్ప ప్రభ సన్యాసిరావు,ఆర్జిల్లి దేవి రవి, వైకాపా నాయకులు చల్ల కనకారవు,బొద్దపు చిన్నారావు,వెన్నెల సింహాద్రి,కుంద్రాపు తాతజి,నందవరపు శ్రీను,రెడ్డి శ్రీను, మండల అధికారులు,సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుక...



అల్లూరిజిల్లా. విజయభాను. న్యూస్.. పాడేరు..స్థానిక జిల్లా రెడ్ క్రాస్ కార్యాలయంలో రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జీన్ హేంద్రి దునత్ జయంతి,రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా రెడ్ క్రాస్ దినోత్సవం సోమవారం నిర్వహించారు. స్థానిక జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ చైర్మన్ సుమిత్ కుమార్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అధ్యక్షులు అభిషేక్ ఆదేశాల మేరకు కార్యవర్గ సభ్యులు రెడ్ క్రాస్ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సభ్యులు సూర్యరావు, జయలక్ష్మి, మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు స్థానిక రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సేవా కార్యక్రమం నిర్వహించారు .అలాగే స్థానిక పేద మహిళలకు హైజిన్ కిట్స్,బిస్కెట్స్, వాటర్ బాటిల్స్, మాస్కులు, సుమారు 120 మంది మహిళలకు పంపిణి చేశారు.అంతకముందు రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. రక్తదానంతో పాటు పలు సేవా కార్యక్రమాలు ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం ప్రమాదంలో ఉన్న వారిని రక్షించడం తదితర సేవా కార్యక్రమాలను రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్వచ్ఛందంగా పలువురు వాలంటీర్ గా పనిచేస్తున్నారని తెలిపారు. ఆ మహానుభావుని ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. రెడ్ క్రాస్ సేవలను మరింత బలోపేతం చేసేందుకు స్థానిక జిల్లా కలెక్టర్,ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి తీవ్రంగా కృషి చేస్తున్నారని వారి సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో సభ్యులు సుబ్రహ్మణ్యం, సంజీవ్ రావు, కోఆర్డినేటర్ లోహితస్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవి కృత్యాలలో విద్యార్థుల సృజన



రాజాం (విజయభాను న్యూస్) : వేసవి సెలవుల్లో నిర్వహిస్తున్న చదువుకోవడమంటే మాకిష్టం కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే పలు సృజనాత్మకత నమూనాలు రూపొందిస్తున్నట్లు కొత్తవలస ఎంపియుపి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుదమ తిరుమలరావు తెలిపారు. రాజాం పురపాలక సంఘ పరిధిలో గల కొత్తవలస పాఠశాల విద్యార్థులచే రూపొందుతున్న పచ్చదనం మధ్య ఇల్లు నమూనాను ఆయన పరిశీలించారు. పుట్టినరోజుకి పిలిచేలా ఆహ్వానపత్రాలను తయారుచేసారని, కొందరు దూది, గుడ్డపీలికలతో పిట్టలు మున్నగు ఆటబొమ్మల్ని తయారు చేసారని తిరుమలరావు తెలిపారు. ఒక పుస్తకంలో నీతికథలను, మరో పుస్తకంలో విజ్ఞానాన్ని పెంపొందించే అంశాలను నమోదు చేస్తున్నారని ఆయన తెలిపారు. మండల విద్యా శాఖాధికారి పి.నాగయ్య నిర్దేశాలతోఇంకా పలు రకాల అభ్యసనాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో నెరవేర్చేలా విద్యార్థులకు పలు సూచనలను గైకొనుచున్నామని తిరుమలరావు తెలిపారు. ఈ వీ లవ్ రీడింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించుటలో పాఠశాల ఉపాధ్యాయులు బొల్లా వెంకటలక్ష్మి, బలివాడ నాగేశ్వరరావు, నల్ల తిరుమల సురేష్ కుమార్, టంకాల గిరిజా కుమారి, మొయిల విజయలక్ష్మి పెక్కు బాధ్యతలు చేపట్టడం జరుగుతుందని ప్రధానోపాధ్యాయులు తిరుమలరావు తెలిపారు.

# అకాల వర్షాలకు ముడు ఇల్లులు కూలి నష్ట పోయిన వారికి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

## - బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు





అల్లూరిజిల్లా. విజయభాను న్యూస్.: పెదబయులు మండల గంపురాయి పంచాయతీ అల్లంపుట్టు గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు ఆధ్వర్యంలో ముఖ్యాతిధిగా రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు సమీక్షణ మొన్న కూర్చిన వర్షాలకు మూడు ఇల్లు నష్టపోయిన కుటుంబాలు పర్మరించి ఆ గ్రామ పంచాయితీ సర్పంచ్ మరియు కార్యదర్శి పిలిపించి నివేదిక ఇవ్వాడవం జరిగింది. ఈ విషానికాయి తగు అధికారులు మాట్లాడి వెంటనే స్పందించి ఆ మూడు కుటుంబలకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఇమామహేశ్వరరావు,జిల్లా అధ్యక్షులు పాంగి రాజారావు, రాష్ట్ర రాష్ట్ర గిరిజన కార్యవర్గ సభ్యులు కాకరి చిన్నయ్య,,జిల్లా మహిళ మోర్చా అధ్యక్షులు తంగుల సత్యవతి, పెదబయులు మండల నాయకులు గణపతి,గంగాధర్,రాంబాబు, అచ్చమ్మ,పాడేరు నాయకులు రమణ,సురేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంగవరం నుంచి కారెగెడ్డ రహదారి నిర్మాణానికి

## శంకుస్థాపన చేసిన ఎంపీపీ శెట్టి నీలవేణి



అనంతగిరి, విజయభాను న్యూస్ : అనంతగిరి మండలం లోని కొత్తూరు పంచాయతీ గంగవరం గ్రామం నుంచి కారెగెడ్డ రహదారి నిర్మాణపు పనులకు అనంతగిరి ఎంపీపీ శెట్టి నీలవేణి సోమవారం కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు.

స్థానిక సర్పంచ్ సారా సీతయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలతో కలిసి రహదారి పనులలో పాల్గొన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల నుంచి సుమారు 6 లక్షల రూపాయల వ్యయంతో 1500 మీటర్ల రహదారి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ సీతయ్య మాట్లాడుతూ కొత్తూరు పంచాయతీ అభివృద్ధి తో పాటు అనంతగిరి మండలంలో పలు సమస్యలను పరిష్క రించడంలో ఎంపీపీ లిశెట్టి నీలవేణిలి గారు ఎంతో శ్రద్ధ కనబరుస్తున్నారని ఆమె నాయకత్వానికి మనమంతా అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఆమెను మరింత ఉన్నత స్థాయిలో ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ సభ్యుడు లిషేక్ మదీనాలి, వార్డు సభ్యురాలు లిరంభలి గ్రామ పెద్ద లిఅర్జాపు దేముడులి సీనియర్ నాయకులు గుజ్జ రామనాయుడు, టి ఏ శోభన్ ఫీల్డ్ అసిస్టెంట్ భారతి గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

**బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ శంకుస్థాపన**

గంగవరం గ్రామంలో బిఎస్ఎన్ఎల్ సెల్ టవర్ పనులకు లిఎంపీపీ శెట్టి నీలవేణిలి శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. మండలంలో 65 బిఎస్ఎన్ఎల్ టవర్లు మంజూరయ్యాయని ఈ సందర్భంగా తెలియజేశారు.

# 69వ వార్డ్ లో గడప గడపకు మన ప్రభుత్వం



గాజువాక (విజయభాను న్యూస్) : నియోజకవర్గం 69వ వార్డు షీలా నగర్ సచివాలయం పరిధిలో సోమవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం జరిగింది.

69వ వార్డు ఇంఛార్జి బోగాది సన్యాసిరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ఇచ్చే పథకాలను లబ్దిదారులకు వివరిస్తూ ప్రజల యొక్క సమస్యలను తెలుసుకోని అధికారులకు వెంటనే సమస్య పరిష్కరించమని ఆదేశలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు పెట్ల అప్పారావు, ఈగలపాటి యువశ్రీ, మారుపూడి సూరి బాబు, పెట్లి రవికుమార్, నంది శివకుమార్, మల్ల కుమార్, కమ్మర్నిశ బేగం, పెట్ల ఈశ్వరరావు, లంకవరపు రాంబాబు, గుమ్మడి నాగరాజు, గుమ్మడి రామాంజనేయులు, మోర్చా అప్పారావు, బలరాం పాండే, వేలు సూరి సత్యారావు, ఫణీంద్ర, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది,జీ.వి.ఎం.సి సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

# బస్కి పంచాయతీలో గడప గడప కార్యక్రమం లో ఎమ్మెల్యే ను అడ్డుకున్న సీపీఎం, టీడీపీ నాయకులు





అరకులోయ (విజయభానున్యూస్) మండలం లోని బస్కి పంచాయతీ దేవరపల్లిలో అరకు ఎమ్మెల్యే ఫాల్గుణ కు బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలపాలని వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన తీర్మానానికి మద్దతు ఇచ్చిన గిరిజన ఎమ్మెల్యేలు.ఎంపీలు గిరిజన జాతికి తీవ్రమైన ద్రోహం చేశారని నిలదీశారు. గడప గడప పేరుతో గిరిజనులకు మోసపూరితమైన మాటలతో మభ్యపెట్టె కార్యక్రమం చేయవద్దని నిలదీయడం జరిగింది.మేము బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్పించే తీర్మానానికి సంపూర్ణంగా వ్యతిరేకించి అసెంబ్లీలో బాయ్ కట్ చేసామని అబద్ధాల ప్రచారం చేస్తున్నారు. అన్నారు ట్రైబల్ అడ్వైజర్ కమిటీ టీఎస్సి లో మేము తీర్మానం చేయలేదని కాబట్టి ఇది చెల్లదని ఎమ్మెల్యే ఫాల్గుణ సమర్థించుకుంటున్నారు.

అధికార దాహం కోసం జగన్మోహన్ రెడ్డి చేసిన తప్పులను నిలదీసి ఆదివాసుల పక్షన నిలబడకుండా ఆదివాసి గిరిజన జాతికి ద్రోహం చేసే విధంగా వ్యవహరించడం సరికాదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కిండంగి రామారావు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ ను ఈ సందర్బంగా నిలదీశారు

బస్కి పంచాయతీలో గడపగడప ప్రోగ్రాంలో మన బస్కి పంచాయతీలో చేసిన అభివృద్ధి ఏ ఒక్కటైనా చూపించాలని నిలదీయడం జరిగింది. గ్రామాల్లో మంచినీరు రోడ్డు సమస్య లు తీవ్రంగా ఉన్నాయి. రంగిని గుడ, కొంతరాయిగూడ గ్రామాల్లో ప్రారంభించిన మంచినీటి పథకం అసంపూర్తిగా వదిలేసారు. బొండగూడ గ్రామంలో పశువుల పాకలో విద్యాబోధన జరుగుతుందని మహిళలు నిలదీశారు. పేద విద్యార్థులకు విద్య అందించే పాఠశాల భవనం నిర్మించలేని ప్రభుత్వం మనకు అవసరం లేదని అన్నారు.

బస్కి పంచాయతీ కి అరకు వేలి నుండి బస్కి రోడ్డు మరమతు చేయాలని సచివాలయం రైతు భరోసా కేంద్రం భవనాలు పూర్తి చేయకుండా నిర్లక్ష్యానికి గురికావడానికి ప్రజాప్రతినిధులు కారణం కాదా అని పంచాయతీ ప్రజలు నిలదీశారు. అడుగడుగునా పంచాయతీ ప్రజలు నిరసన కార్యక్రమాలు చేపట్టడం వలన విషయం తెలుసుకున్న శెట్టి పాల్గొన్న ఎమ్మెల్యే దొడ్డి దారిన కించుమండ రోడ్డు వైపు బయలుదేరి వెళ్లిపోవడం జరిగింది.

కనీసం బస్కి పంచాయితీ బస్కి గ్రామంలో గడప గడప నిర్వహించాలని బస్కి ప్రజలకు సమాచారం ఇచ్చి కనీసం ఒక్క ఇంట్లో కూడా బాస్కి గ్రామంలో గడప తొక్కకుండా తూతు మంత్రంగా దేవరపల్లిలో కొంతమందిని పలకరించి పంచాయతీ దాటి దొడ్డిదారిన తన గమ్యానికి చేరుకున్నారు.ఇప్పటికైనా బోయా వాల్మీకి లను ఎస్టీ జాబితాలో చేర్పించే తీర్మానానికి వ్యతిరేకంగా ఆదివాసి గిరిజనుల తరపున పోరాటం చేయాలని డిమాండ్ చేయడం జరిగిందనారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పాంగి. రాజు,పాంగి భీష్మ, సమర్డి, బాబు రావు, జి.రామన్న, గొల్లోరి అప్పలనాయుడు, కంజరి తోట (వార్డు మెంబర్), పాంగి బలరాం ,పాంగి జగన్నాథం,టిడిపి నాయకులు కొర్రా. మాణిక్యం, సమర్డి లైచోన్, కిండంగి సన్యాసి (వార్డు మెంబర్) వంతల, గోపాల్ నాయుడు,సమర్డి ఆనంద్,కిండంగి రాజు,డొంబు,కిండంగి మదు, కిరణ్ గ్రామపెద్దలు సమర్డి, శభపతి కొర్రా అప్పారావు, కిల్లో అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# భీమిలి జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాముకి వినతి పత్రం అందజేసిన 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ



భీమునిపట్నం : విజయభాను న్యూస్ భీమిలి గంటస్థంభం వద్ద నూతనంగా నిర్మించిన మార్కెట్ సముదాయం మందుబాబుల కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, దుర్వాసనతో చుట్టు ప్రక్కల ప్రాంత ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని భీమిలి జోన్ 3వ వార్డు కార్పొరేటర్ గంటా అప్పలకొండ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ సందర్బంగా భీమిలి జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాముకి 3వ వార్డు టి డి పి కమిటీ ఆధ్వర్యంలో పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. టి డి పి రాష్ట్ర కార్యదర్శి, గంటా నూకరాజు, కార్పొరేటర్ గంటా అప్పలకొండలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్పొరేటర్ పలు సమస్యల గురించి వివరిస్తూ గంటస్థంభం ఏరియా భీమిలి పట్టణానికి ఆదర్శమని అన్నారు.

ఆ ప్రాంతంలో గత ప్రభుత్వం హయాంలో వ్యాపారస్తుల సౌకర్యార్థం మార్కెట్ సముదాయం నిర్మించారు.

కానీ నేడు ఈ ప్రాంతంలో ఆరుబయట మల, మూత్ర విసర్జన చేయడం చుట్టు ప్రక్కల ప్రజలకు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదేవిదంగా మందుబాబులు ఇక్కడే పగలు, రాత్రి తేడా లేకుండా వారి కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిదంగా మెయిన్ రోడ్డులో ఉన్న మార్కెట్ సముదాయంను జీవిఎంసీ పడగొట్టిందని, కొత్తవి నిర్మించాలన్న ప్రతిపాదన ఉన్నప్పటికీ నేటికి కార్యరూపం దాల్చలేదని అన్నారు. కొత్తవి నిర్మించినట్లయితే వ్యాపారస్తులకు అనువుగా ఉంటుందని, కార్పొరేటర్ గంటా అప్పలకొండ కోరారు. గంటా నూకరాజు మాట్లాడుతూ 3వ వార్డులో ఉన్న సామాజిక భవనాలను ఆయా గ్రామాల ప్రజలకు వారి శుభకార్యక్రమంలు చేసుకొనటకు ఇవ్వాలని, వారే వాటిని నిర్వహించుకొనే విధంగా అనుమతులు ఇవ్వా లని అన్నారు. ఎగువపేట చెరువులో ఉన్న నీరు బయటకు వెళ్ళుటకు దారిలేక అక్కడే నిల్వ ఉండటం వలన దుర్వాసన రావడం, పిల్లలు చుట్టు ప్రక్కల ప్రాంతాల్లో ఆడటం వలన అనారోగ్యానికి గురవుతున్నారని అన్నారు. భీమిలిలో ఉన్న పాత మున్సిపల్ కమీషనర్ బంగ్లా, మహాత్మా గాంధీ పాఠశాల వద్ద ఉన్న పాత తహసీల్దార్ చౌల్ట్రీ శిదిలావస్థకు వచ్చా యని, దాని ద్వారా పిచ్చి మొక్కలు రావడం వలన విషజంతువులు సంచరిస్తున్నాయని అన్నారు. అందువలన వాటిని పూర్తిగా పడ గొట్టి వాటిస్థానంలో కొత్తవి నిర్మించి వినియోగంలోకి తేవాలని అన్నారు. గంటానూకరాజు వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో టి డీ పి నాయకులు చురకల రమణ, సంకురుభుక్త జోగారావు, వాడ మొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, జల గడుగుల మురళి, గండిబోయిన పోలిరాజు, శ్రీనివాసరావు, వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులకు రక్షణ కల్పించే శిథిల తుఫాన్ రక్షిత భవనాన్ని ధ్వంసం చేయడమే లక్ష్యంగా వైకాపా సర్పంచ్



భీమునిపట్నం, విజయభాను న్యూస్ : మత్స్యకారులకు రక్షణ కల్పించే శిథిల తుఫాన్ రక్షిత భవనాన్ని ధ్వంసం చేయడమే లక్ష్యంగా వైకాపా సర్పంచ్, సచివాలయ కార్యదర్శి కారణం లేని తీర్మానాలతో ఉన్నత అధికారులను తప్పుదోవ పట్టిస్తున్నారని పెదనాగమయ్యపాలెం గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. భీమిలి మండలం పెద్దనాగమయ్యపాలెం గ్రామంలో పాత్రికేయుల సమావేశంలో గ్రామస్తులు తమ గోడును వెల్లుబుచ్చుకున్నారు కొన్నేళ్ల క్రితం తుఫాన్ రక్షిత భవనం నిర్మించారన్నారు ప్రస్తుతం ఆ భవనం పాక్షికంగా శిథిలావస్థకు చేరుకోవడంతో మత్స్యకారుల రక్షణకు తుఫాన్ రక్షిత భవనం నిర్మాణానికి నిధులు కేటాయించాలని జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామన్నారు. ఈ నేపథ్యంలో తుఫాన్ రక్షిత భవనాన్ని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పరిశీలించి 18 లక్షలు మరమ్మతులకు వెచ్చిస్తే భవనాన్ని కొన్నేళ్లు ఉపయోగించుకోవచ్చని ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారన్నారు. అనంతరం ఈ విషయమై సచివాలయ కార్యదర్శి అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేసి కోరం లేకుండానే తుఫాన్ రక్షిత భవనాన్ని ధ్వంసం చేయాలని ఉన్నతాధికారులకు తీర్మానం పంపించారన్నారు కోరం ఉండాలంటే 12 మంది వార్డ్ మెంబర్లలో 1/3 సభ్యులు హాజరు కావాల్సి ఉండగా ముగ్గురు వార్డు మెంబర్లు ఓ సర్పంచ్ తో తీర్మానం మమ అనిపించారన్నారు .దీంతో ఇంజనీరింగ్ అధికారులు శిథిల భవనాన్ని మరోసారి పరిశీలించి ధ్వంసం చేసేందుకు సౌండ్ నెస్ సర్టిఫికెట్ పంచాయతీ అధికారులకు అందజేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఒకే శాఖ ఇంజనీరింగ్ అధికారులు వేర్వేరు విధంగా ధ్రువీకరణ పత్రం ఇవ్వడంపై స్థానికులు మండిపడుతున్నారు. తుఫాన్ రక్షిత భవనం మరమ్మతులకై సిఫారసు చేసిన 18 లక్షలు నిధులు విడుదల చేయాలని లేదంటే నూతన భవనం నిర్మాణానికి పూర్తిస్థాయిలో నిధులు మంజూరు చేయాలని అంతవరకు భవనాన్ని ధ్వంసం చేయవద్దని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు ఒకే భవనానికి రెండు వేరు వేరు రిపోర్టులు సిఫార్సు చేసిన ఇంజనీరింగ్ అధికారులతో పాటు కోరం లేకుండా తప్పుడు తీర్మానాలు చేసిన సచివాలయ కార్యదర్శి సర్పంచ్ లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గరికిన పరశురాముడు, దూడ దనంకొండ, బడే ఎల్లారావు, గరికిన అప్పయ్య తాత, మైలపల్లి ప్రసాద్, గరికిన అచ్చారావు, సూదుల రంగారావు, వాసుపల్లి అప్పారావు, వార్డు మెంబర్లు దూడపోలయ్య మైలపల్లి కొర్లయ్యతో పాటు బొడ్డు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బాలలు వేసవి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



ములగాడ (విజయభాను న్యూస్) : బాలలు వేసవి సెలవుల్లో నిర్వహించే విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని 61 వ వార్డు వైయస్సార్ సిపి అధ్యక్షులు డిపో సత్య నారాయణ అన్నారు. స్థానిక ప్రకాష్ నగర్ లోని మల్కాపురం శాఖా గ్రంథాలయంలో ఈనెల 8 నుండి జూన్ 11 వరకు నిర్వహించే వేసవి శిక్షణా శిబిరాన్ని ఆయన ప్రారంభిస్తూ- ఇటువంటి శిబిరాల వల్ల విద్యార్థుల వ్యక్తిత్వం వికసిస్తుందని, ఆరోగ్యవంతమైన అలవాట్లు ఏర్పడతాయని, పుస్తకాలు చదివే అలవాటు పెరుగుతుందని అన్నారు. జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ. పి. యస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై. అనసూయదేవి మాట్లాడుతూ- ప్రతిరోజు సమయానికి విద్యార్థులంతా గ్రంథాలయానికి వచ్చి పాటలను, దేశ నాయకుల చరిత్రలను నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లాలోనే పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన పాఠశాలగా పేరుగాంచిన మల్కాపురం జి.వి.ఎం.సి. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారిని అందరూ శాలువాకప్పి జ్ఞాపికతో సత్కరించారు. ఆమె మాట్లాడుతూ మంచి మార్కులు రావాలంటే గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సమావేశాన్ని గ్రంథాలయాధికారి వి. అజయ్ కుమార్ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది జి.కె.వి.రాజు, ప్రముఖ పాత్రికేయులు చలపతిరావు ,ప్రముఖ రచయిత కె. సత్తిరాజు, ప్రముఖ కార్మిక నాయకులు బి. సత్యానందం నూకరాజు, రిసోర్స్ పర్సన్ తనూష స్థానిక యువకులు,పెద్ద సంఖ్యలో చిన్నారులు పాల్గొన్నారు. అనంతరం అంతా వేసవి శిబిర కరపత్రాలను, పోస్టర్స్ ను విడుదల చేసారు.

# సవీతా ట్రాన్స్‌డిసిప్లినరీ లో 100 ఉత్తమ పోస్టర్లకు మెడల్స్ ప్రధానం



విశాఖపట్నం, విజయ భాను న్యూస్ : సిమాట్స్ ఇంజనీరింగ్ (ఎస్ఎస్ఈ) తమ వార్షిక సవీతా ట్రాన్స్‌డిసిప్లీనరీ వార్షిక పరిశోధన సమా వేశాన్ని చెన్నైలోని సవీతా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ అండ్ టెక్నికల్ సైన్సెస్ వద్ద నిర్వహించిందనీ సిమాట్స్ ఇంజినీరింగ్ డైరెక్టర్ డాక్టర్ రమ్య దీపక్, సిమాట్స్ ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్, వెల్లడించారు. భవిష్యత్‌పై దృష్టి కేంద్రీకరించిన పరిశోధనా సదస్సుగా ఆవిష్కరణ సృజనాత్మకతపై సిమాట్స్ ఇంజినీరింగ్ దీనిని నిర్వహించడంతో పాటుగా..

ఇంజనీరింగ్, సాంకేతికత అభివృద్ధిని లక్ష్యంగా చేసుకుందన్నారు. సవీతా ట్రాన్స్‌డిసిప్లీనరీ యాన్యువల్ రీసెర్చ్ (స్టార్) సదస్సులో 100 అత్యుత్తమ పోస్టర్స్‌కు సర్టిఫికెట్లు మెడల్స్‌ను సిమాట్స్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్ ఎం వీరైయన్ అందజేశారన్నారు. ఈ సదస్సులో దాదాపు 1000 మంది తమ పోస్టర్లను ప్రదర్శించారు.

# సంపత్ విద్యానికేతన్ టాపర్ నందిత ఫరీదా

## టాపర్ ను అభినందించిన ఎమ్మెల్యే అదీప్ రాజు



పరవాడ (విజయభాను న్యూస్) : జివిఎంసి 79 వ వార్డు పరిధిలో గల శ్రీ సంపత్ విద్యానికేతన్ టాపర్గా నందిత ఫరీదా 581 మార్కులతో మొదటి స్థానంలో నిలిచారు.. వీరిని స్థానిక ఎమ్మెల్యే అన్నం రెడ్డి అదీప్ రాజు మరియు శ్రీ సంపత్ విద్యానికేతన్ ప్రిన్సిపల్ ఆశాజ్యోతి అభినందించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఆశాజ్యోతిమాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ఉన్నతమైన విద్యను బోధిం చడమే శ్రీ సంపత్ విద్యానికేతన్ ప్రధాన లక్ష్యమనిఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు.

# ఐపిఎల్, డబ్ల్యుటిసి ఫైనల్‌కు కెఎల్ రాహుల్ దూరం



**లక్నో:** గాయపడ్డ కేఎల్ రాహుల్ ఈ సీజన్ ఐపిఎల్ మిగతా మ్యాచ్‌లనుంచి, వచ్చే నెలలో జరిగే ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్(డబ్ల్యుటిసి) ఫైనల్‌కూ దూరమయ్యాడు. ఈమేరకు లక్నో సూపర్ జెయింట్స్ శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ విషయాన్ని వెల్లడించింది. 'బిసిసిఐ వైద్యబృందం నిశితంగా పరిశీలించిన అనంతరం కేఎల్ రాహుల్ తొడకు శస్త్రచికిత్స, ఆర్గో అవసరమైన డాక్టర్లు తెలుపగా.. కేఎల్ రాహుల్ అందుకు అంగీకరించడంతో అతనికి కనీసం రెండు నెలలు విశ్రాంతి కావల్సి ఉంటుందని వైద్యులు తెలిపారు. దీంతో లక్నో సూపర్ జెయింట్ ఫ్రాంఛైజీకి గట్టి ఎదురుదెబ్బ తగిలినట్లైంది. సోమవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో మ్యాచ్ సందర్భంగా బౌండరీ లైన్‌కు వెళ్లే బంతిని ఆపే క్రమంలో కేఎల్ రాహుల్ కుడికాలు తొడ కండరాలు పట్టేయడంతో మైదానంలోనే కుప్పకూలిన సంగతి తెలిసిందే.

# సమంత యాడ్‌పై సానియా మీర్జా సుదీర్ఘ పోస్టు

**సినీనటి సమంత నటించిన యాడ్‌పై సానియా మీర్జా స్పందించారు. అది చూసి ఆమె జ్ఞాపకాల్లోకి వెళ్లిపోయారు.**



భారత టెన్నిస్ స్టార్ సానియా మీర్జా ఒక మహిళగా తాను ఎదుర్కొన్న అనుభవాలపై నెట్టింట్లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఇటీవల సినీనటి సమంత నటించిన యాడ్ చూసే ఆమె ఈ విధంగా స్పందించారు. అలాగే ఆ యాడ్‌ను పోస్టు చేశారు. మహిళలు వేసుకునే దుస్తులు, భాగస్వామిని ఎంచుకోవడం వంటి పలు విషయాల్లో చుట్టూ ఉండే వ్యక్తులు వారి అభిప్రాయాలను అమ్మాయిలపై రుద్దే ప్రయత్నం చేస్తారు. వాటిని దాటుకొని తనకు నచ్చినట్టుగా జీవించాలనే ఉద్దేశం ఆ యాడ్‌లో కనిపిస్తోంది. "ఈ యాడ్ చూసిన తర్వాత నన్ను ఎన్నో జ్ఞాపకాలు చుట్టుముట్టాయి. 'మహిళా టెన్నిస్ ప్లేయర్ ఏం సాధిస్తుంది..? ఇది మహిళల ఆటకాదు. ఆమె ఎంత దూరం వెళ్లగలదు..?'అంటూ అని వ్యాఖ్యలు చేసేవారు. కానీ నేను నా కల ప్రకారమే నడుచుకున్నాను. నా మీద నాకు నమ్మకం ఉంది. సమాజం అభిప్రాయాలను పట్టించుకోలేదు. విజయాన్ని అందుకోవాలనే ఆ సంకల్పం ముందు అనుమానాలు, చెత్త వ్యాఖ్యలు చిన్నబోయాయి. తమ కలలను సాకారం చేసుకోవాలనే మహిళలకు సమంత నటించిన ఈ యాడ్ ఒక ప్రేరణగా నిలుస్తోంది' అని సానియా రాసుకొచ్చారు. సానియా నాలుగేళ్ల వయస్సు నుంచే క్రీడలపై మక్కువ చూపారు. ఆరేళ్ల వయస్సులో ఆమెకు టెన్నిస్ ఆట పరిచయమైంది. 2003లో 16 ఏళ్ల వయస్సులో ప్రొఫెషన్ టెన్నిస్‌లోకి అడుగుపెట్టిన ఆమె.. తన కెరీర్‌ను సుదీర్ఘకాలం కొనసాగించారు. ఈ క్రమంలో ఆమె తన ఆటతోనే కాకుండా వ్యక్తిగత జీవితం విషయంలోనూ తరచూ వార్తల్లో నిలిచారు. మ్యాచ్‌లప్పుడు ఆమె ధరించిన దుస్తులు, పాకిస్థాన్ క్రికెట్ షోయబ్ మాలిక్‌ను వివాహం చేసుకోవడం అలాంటివే. 2010లో ఆమె షోయబ్‌ను వివాహం చేసుకున్నారు. 2018లో ఆ జంటకు ఓ కుమారుడు జన్మించాడు. వివాహం అనంతరం ఆమె దుబాయ్‌కి మకాం మార్చారు.

# కస్టడీతో ఓ కొత్త నాగచైతన్యను చూస్తారు!



అబ్బూరి రవి, శ్రీనివాస చిట్టూరి, ప్రియమణి, కృతి శెట్టి, నాగచైతన్య, వెంకట్‌ప్రభు, పవన్‌కుమార్

నాగచైతన్య కథానాయకుడిగా వెంకట్ ప్రభు తెరకెక్కించిన చిత్రం 'కస్టడీ'. శ్రీనివాస చిట్టూరి నిర్మాత. కృతిశెట్టి కథానాయిక. అరవింద్ స్వామి, శరత్ కుమార్, ప్రియమణి తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో ఆదివారం విడుదల ముందస్తు వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో నాగచైతన్య మాట్లాడుతూ.. "వెంకట్ ప్రభు తొలిసారి నాకీ కథ చెప్పినప్పుడు ఆనందంతో లేచి ఆయన్ని గట్టిగా కౌగిలించుకున్నా. మళ్లీ ఎడిటింగ్ రూంలో చూసినప్పుడు మళ్లీ అదే ఎగ్జైట్‌మెంట్ కలిగింది. ఆయన తమిళంలో అజిత్, సూర్య, కార్తీ, శింబు వంటి స్టార్లకు పెద్ద పెద్ద హిట్లు ఇచ్చారు. ఇప్పుడాయన ఈ 'కస్టడీ'తో తెలుగు ప్రేక్షకుల ముందుకొస్తున్నారు. ఈ సినిమాని నిర్మాతలు మరో స్థాయికి తీసుకెళ్లారు. ఎక్కడా రాజీ పడకుండా చిత్రాన్ని నిర్మించారు. నా కెరీర్‌లో అత్యంత ఖరీదైన చిత్రమిదే. అరవింద్‌స్వామి ఈ కథకు ఓకే చెప్పారని తెలియగానే మా టీమ్ మొత్తానికి ఓ నమ్మకం వచ్చింది. ఆయనతో కలిసి నటిస్తూ ఎన్నో విలువైన విషయాలు నేర్చుకున్నా. ఇందులో నాకు.. శరత్ కుమార్‌కు మధ్య చాలా భిన్నమైన యాక్షన్ సీక్వెన్స్‌లున్నాయి. కృతిశెట్టి ఎదుగుదల చూస్తుంటే చాలా గర్వంగా ఉంది. ఈ సినిమాతో తన కెరీర్ మరో స్థాయికి వెళ్తుందని నమ్ముతున్నా. అబ్బూరి రవి ఈ చిత్రానికి శక్తిమంతమైన సంభాషణలు అందించారు. ఇళయరాజా, యువన్‌శంకర్ రాజా అద్భుతమైన సంగీతమందించారు. వాళ్లు తెరపై ఓ మ్యాజిక్ చూపిస్తారు. ముఖ్యంగా నేపథ్య సంగీతం అదిరిపోతుంది. సినిమా తొలి 20 నిమిషాలు చాలా కూల్‌గా సాగిపోతుంది. విరామానికి ముందు నుంచి మరో రేంజ్‌కు వెళ్తుంది. ఇంటర్వెల్‌లో అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌ను సిద్ధం చేశారు వెంకట్ ప్రభు. కచ్చితంగా తెరపై ఓ కొత్త చైతన్యను చూస్తారు. ప్రేక్షకులంతా నా కస్టడీలోకి రావాలని.. ఎప్పటికీ నా కస్టడీలోనే ఉండిపోవాలని కోరుకుంటున్నాను" అన్నారు.


# బిచ్చగాడు-2తో మరో బ్లాక్ బస్టర్ కొడుతున్నాం : విజయ్ ఆంటోనీ



2016లో వచ్చిన బిచ్చగాడు సినిమాతో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు విజయ్ ఆంటోనీ. ఈ మూవీకి సీక్వెల్‌గా ఇప్పుడు బిచ్చగాడు-2 తో వస్తున్నాడు. విజయ్ ఆంటోనీ స్వీయ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 19న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా బిచ్చగాడు-2 మూవీ విశేషాలను తెలియజేస్తూ తాజాగా ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్‌లో తెలుగు డిస్ట్రిబ్యూటర్ ఉషా పిక్చర్స్ విజయ్ కుమార్ మాట్లాడుతూ... ' ఏపి, తెలంగాణలో ఫస్ట్ టైమ్ డిస్ట్రిబ్యూషన్ చేస్తున్నాం.

# మామిడిపండుతో లాభాలు మెండు






పండ్లల్లో రారాజు మామిడిపండు. ఇది నోటికి రుచికరంగా, కంటికి అందంగా ఉండడమే కాకుండా అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. ఈ పండులో ఉండే న్యూట్రీషియన్లు వ్యాధి నిరోధకతను పెంచడంలో గొప్పగా సహాయపడుతుంది. ఈ పండు తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు తెలుసుకుందాం..

భోజనం తర్వాత చాలామంది మామిడి పండ్లు తింటారు. ఈ పండులో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది జీర్ణవాహికలోని ఆహారాన్ని స్ఫటికాలుగా విచ్ఛిన్నం చేసి త్వరగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇది అజీర్ణం, అరుగుదల సరిగా లేకపోవడం వంటి జీర్ణ సంబంధ సమస్యలను తగ్గిస్తుంది. మామిడిలో ఐరన్ సమృద్ధిగా లభిస్తుంది. అందువల్ల రక్తహీనత సమస్యతో మామిడి పండ్లను తీసుకోవడం ద్వారా మంచి ఫలితాన్ని పొందవచ్చు. ఇందులో ఉండే కాపర్ ఎర్ర రక్తకణాల వృద్ధికి దోహదపడుతుంది.

మామిడిపండులో శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచే బిటాకెరోటిన్ అనే పదార్ధం సమృద్ధిగా ఉంది. ఇది మన శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచి శరీరాన్ని బలోపేతం చేస్తుంది. మామిడిపండ్లలో ఎసిడి టిని తగ్గించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. వీటిలో ఉండే మాలిక్ యాసిడ్, సిట్రిక్ యాసిడ్‌ను కలిగి ఉండటం వల్ల ఇది ఎసిడిక్ లెవల్స్‌ను నియంత్రణలో ఉంచుతుంది.

మామిడిపండ్లు జీర్ణక్రియను మెరుగుపరచడంతో పాటు మెటబాలిక్ రేటును పెంచుతాయి. నడుము చుట్టూ ఉన్న కొవ్వును కరిగిస్తాయి. మామిడి పండ్లలో ఉండే పొటాషియం, మెగ్నీషియం అధిక రక్తపోటు సమస్యను నివారిస్తాయి. విటమిన్ సి, ఫైబర్, పెక్టిన్ శరీరంలో హాని చేసే కొలస్ట్రాల్‌ని తగ్గిస్తాయి. ఈ పండులో న్యూట్రీషియన్లు, ఆంటీయాక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ప్రొస్టేట్ క్యాన్సర్‌ను నివారించగలిగిన శక్తి సామర్థ్యాలు ఇందులో పుష్కలంగా ఉన్నాయని పరిశోధనలో తేలింది. పురుషుల్లో కనిపించే లుకేమియా, ఇతర రకాల క్యాన్సర్లను ఎదుర్కొనే గుణాలు మామిడిపండ్లలో ఉన్నాయి. మామిడి పండును తినడం వల్ల నోటిలోని చెడు బ్యాక్టీరియా నశిస్తుంది. దంతాలు శుభ్రపడతాయి. పంటిపై ఎనామిల్ కూడా దఢంగా ఉంటుంది. పంటినొప్పి, చిగుళ్ల నుండి రక్తం కారడం వంటి ఇతర చిగుళ్ల సమస్యలు దూరమవుతాయి.



# గంటల తరబడి కంప్యూటర్ల ముందు కూర్చుంటున్నారా?



మీరు ఉద్యోగ బాధ్యతల్లో గంటలతరబడి కంప్యూటర్ల ముందు కూర్చుంటున్నారా? అయితే పలు రకాల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా వ్యాయామం చేయని ఉద్యోగస్తులు 8 నుండి 10 గంటల వరకు కూర్చోవడం వల్ల గుండెపోటు వచ్చే అవకాశముందని డాక్టర్లు సూచిస్తున్నారు.

– నేటి ఉరుకుల పరుగుల జీవితంలో వ్యాయామం చేయడానికి సమయం ఉండదు. దీంతో చిన్నపాటి వ్యాయామాలు చేయడానికి సమయం లేక ఆఫీసులకు హడావిడిగా పరుగెడుతుంటారు. కేవలం సమయపాలన గురించే ఉద్యోగస్తులు ఆలోచిస్తున్నారు తప్ప వారి ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదు. శ్రద్ధ పెట్టడం లేదు. దీంతో చిన్న వయసులోనే అధిక రక్తపోటుకు గురయ్యే అవకాశమందని కొన్ని పరిశోధనల్లో తేలింది. అందుకే వైద్యులు తప్పనిసరిగా వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు.

– ఎక్కువ గంటలు కంప్యూటర్ ముందు కూర్చోవడం వల్ల అధిక బరువు పెరుగుతారు. బరువును తగ్గించుకోవడానికి చాలామంది జిమ్‌కు వెళుతుంటారు. అలా కాకుండా.. వాకింగ్, రన్నింగ్, సైక్లింగ్, గార్డెనింగ్, స్విమ్మింగ్, డ్యాన్స్, లేదా మీకిష్టమైన గేమ్ ఇలా ఏదైనా ఎంచుకుని వర్కవుట్స్ చేయడం ద్వారా సులభంగా బరువు తగ్గవచ్చు. అలాగే సమయం ప్రకారం ఆహారం తీసుకోవాలి. మీకు నచ్చిన విధంగా వ్యాయామం చేస్తూ.. సమతుల్యమైన ఆహారం తీసుకుంటే గుండెపోటు వచ్చే అవకాశం తక్కువని వైద్యులు చెబుతున్నారు.

– రోజులో కొంత సమయం వ్యాయామం కోసం కేటాయించుకోవాలి. అలాగని విపరీతంగా బరువులెత్తే సాహోసోపతమైన వ్యాయామాలు చేసినా గుండె పనితీరుకి చేటు కలిగిస్తుంది. అందుకే తేలికపాటి వ్యాయామాలను చేస్తూ.. మీ ఆరోగ్యాన్ని కాపాడుకోండి.

# సమ్మర్ బ్రేక్‌ఫాస్ట్స్



**జొన్న పరాటా..**

**తయారీ :**

**తయారీ :** మిక్సింగ్ బౌల్‌లోకి ముందు జొన్నపిండిని, గోధుమపిండిని జల్లించు కోవాలి. బాగా కడిగిన మెంతికూర సన్నగా తరిగినది వేసుకోవాలి. దీనిలో ఉప్పు, ధనియాలపొడి, కారం, పచ్చిమిర్చి కారం, పసుపు, జీలకర్రపొడి, అల్లంవెల్లుల్లి పేస్ట్, నువ్వులు, పెరుగు వేసి బాగా కలపాలి. ఇవన్నీ కలిపేటప్పుడు రెండు స్పూన్ల నూనె కూడా వేయాలి. ఈ పొడులన్నింటి బదులు గరం మసాలా కూడా వేసుకోవచ్చు. పిండి బాగా కలిపాక కొంచెం గట్టిగా ఉందనిపిస్తే కొద్దిగా నీళ్లు కూడా పోసుకోవచ్చు. ఈ పిండిని ఒక ముద్దగా చేసుకుని, పొడి జొన్నపిండిలో అద్ది, కాస్త మందంగా పరాటా చేయాలి. మరీ పలుచగా అవసరం లేదు. దీనిపై నువ్వులు చల్లి ఒకసారి చేతితోనే అద్దాలి. దీన్ని పెనం బాగా కాలాక చేసుకున్న పరాటా వేసి రెండు వైపులా 50 శాతం ఏమీ వేయకుండా కాల్చాలి. తర్వాత నెయ్యి రాసి రెండువైపులా బంగారు వర్ణం వచ్చే వరకూ కాల్చుకోవాలి. దీన్ని మామిడికాయ పచ్చడితోగానీ, పెరుగు చట్నీతోగానీ సర్వ్ చేసుకోవాలి.

భలే రుచిగా ఉంటాయి.

**సగ్గుబియ్యంతో..**

**తయారీ :** మిక్సింగ్ బౌల్‌లోకి సగ్గుబియ్యం వేసి రెండు సార్లు బాగా నలిపి కడగాలి. వీటిని మూడు గంటలు నానబెట్టాలి. ఉదయం చేసుకోవాలంటే రాత్రి కూడా నానబెట్టుకోవచ్చు. పల్లీలను దోరగా వేయించుకోవాలి. వీటిని మిక్సీ జార్‌లోకి తీసుకుని, పచ్చిమిర్చి కూడా వేసి కోర్సుగా గ్రైండ్ చేసుకోవాలి. నానిన సగ్గుబియ్యంలో ఈ మిశ్రమాన్ని వేయాలి. దీనిలోనే కొత్తిమీర తరుగు, జీలకర్ర, ఉప్పు, ఉడికించిన బంగాళదుంపల తురుము వేసి బాగా కలపాలి. నీళ్లు అసలు పోయొద్దు. ఒక పాలిథిన్ కవర్ తీసుకుని, దానిపై కొద్దిగా నూనె రాసి, కలిపి పెట్టుకున్న మిశ్రమాన్ని ఒక ముద్ద తీసుకుని రెండో చేయి సపోర్టుతో రౌండుగా చిన్న రొట్టెలా ఒత్తుకోవాలి. పాన్ మీద నూనె అప్లరు చేసి, ఈ రొట్టెను మూడు నిమిషాలు ఒకవైపు, మరోవైపు మూడు నిమిషాలు కాల్చాలి. ఇవి రెండువైపులా దోరగా కాలితే సరిపోతుంది. వీటిలోకి అల్లం చట్నీగానీ, పెరుగుచట్నీ గానీ, టమాటా సాస్‌గానీ మంచి కాంబినేషన్.

**సొరకాయ రొట్టె..**

**తయారీ :** మిక్సింగ్ బౌల్‌లో సొరకాయ తురుము, బియ్యం పిండి వేసి కలపాలి. సొరకాయలో తేమను బట్టి పిండి పలుచగా అనిపిస్తే ఇంకొంచెం పొడి పిండి కలపాలి. దానిని కొద్దిసేపు మూతపెట్టి పక్కన పెట్టుకోవాలి. తర్వాత కొద్దిగా నలిపిన ఉల్లిముక్కల్ని పిండిలో వేయాలి. ఇందులోనే జీలకర్ర, అల్లంవెల్లుల్లి పేస్ట్, కొత్తిమీర తరుగు, ఎండుమిర్చి ఫ్లేక్స్ వేసి కలపాలి. చివరిగా ఉప్పు వేసి కలపాలి. ఇవన్నీ వేసిన ఈ మిశ్రమాన్ని మరోసారి బాగా కలిపి చిన్న చిన్న ఉండలుగా చేసుకొని అప్పాలుగా చేసుకోవాలి. స్టవ్‌పై పాన్ పెట్టి రెండు స్పూన్ల నూనె వేసి రెండువైపులా సమంగా గోల్డెన్ కలర్ వచ్చే వరకూ కాల్చాలి. ఇష్టమైన వారు డీప్‌ఫ్రై కూడా చేసుకోవచ్చు. చేతిలో ఉండను కొద్దిగా నొక్కి, పాన్‌పై పెట్టాక మనకు కావలసినట్లు ఒత్తుకోవచ్చు. వీటిని సన్న సెగమీదే రెండువైపులా బంగారువర్ణం వచ్చే వరకూ వేయించుకోవాలి. ఇవి భలే టేస్టీగా ఉంటాయి.

**బియ్యంపిండి గారెలు..**

**తయారీ :** ముందుగా మిక్సింగ్ బౌల్‌లో బియ్యంపిండి, పెరుగు, నీళ్లు, కొద్దిగా ఉప్పు వేసి బాగా కలిపి పక్కనుంచుకోవాలి. స్టవ్‌పై ఒక పాన్ పెట్టి రెండు స్పూన్ల నూనె వేసి, దానిలో ఆవాలు, జీలకర్ర వేసి వేగనివ్వాలి. అందులోనే అల్లంవెల్లుల్లి పేస్ట్ వేసి దోరగా వేయించాలి. అందులోనే కలిపి పెట్టుకున్న పిండి మిశ్రమాన్ని వేసి, సన్న సెగమీద చపాతీ పిండిలా దగ్గరపడేవరకూ కలపాలి. దీనిలోనే కొత్తిమీర తరుగు, ఎండుమిర్చి ఫ్లేక్స్ వేసుకోవాలి. ఇలాపాన్ నుండి పిండి విడిపోయే వరకూ కలుపుతూ ఉడికించుకోవాలి. పాన్ నుంచి పిండి సపరేట్ అయ్యాక స్టవ్ ఆపేసి, మూతపెట్టి కాసేపు ఉంచాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు మళ్లీ ఈ మిశ్రమాన్ని బాగా కలిపి చేతికి నూనె రాసుకుని, చిన్న చిన్న ఉండలు చేసుకోవాలి. ఒక ఉండ తీసుకుని గారెలా ఒత్తుకోవాలి. మధ్యలో చిల్లు పెట్టాలి. ఇలా అన్నీ వేగనివ్వాలి.

# పిల్లల కళ్లు పొడిబారిపోయాయా? దీనికి కారణం ఏంటో తెలుసా?



చిన్నపిల్లల కళ్లలో ఎలాంటి అసౌకర్యం కలిగినా తల్లిదండ్రులు వెంటనే వైద్యుల్ని సంప్రదించాలి. నిర్లక్ష్యం వహిస్తే చిన్నారులు చూపును కోల్పోయే ప్రమాదముంది. చిన్నారుల కళ్లు పొడిబారడానినికి గల కారణాలేంటి? వంటి విషయాలను తెలుసుకుందామా..! : – చిన్నారులు ఎక్కువసేపు ఫోన్లు, కంప్యూటర్లు చూడడం వల్ల వారి కళ్లు పొడిబారతాయి. దీంతో కొందరిలో మంట లేదా దురదను కలిగిస్తుంది. ఈ సమస్యల వల్ల పిల్లలు చదువుపై శ్రద్ధ పెట్టలేరు. అందుకే పిల్లలు స్మార్ట్‌ఫోన్‌లు, ఇతర డిజిటల్ పరికరాలను ఉపయోగించకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలి.– పిల్లల్లో పోషకాహార లోపం కూడా కంటి పొడిబారడానికి దారితీస్తుంది. చిన్నారులకు తగినంత పోషకాహారమందిస్తే కంటి సమస్యలు దరిచేరవు.

# చంద్రబాబు కుట్రలో విష్ణు కుమార్ రాజు భాగస్వామ్యం

- టిడిపి సీటు కోసం విశాఖపై విషం చిమ్ముతున్నారు
- ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారు
- మాజీ ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు ఉత్తరాంధ్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలి
- నెడ్ క్యాప్ చైర్మన్, ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు డిమాండ్



విశాఖపట్నం (విజయభాను న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబు రాజకీయ కుట్రలో బిజెపి మాజీ శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు భాగస్వామి అయ్యారని విశాఖ ఉత్తర నియోజక వర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు విమర్శించారు. సోమవారం విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కెకె రాజు మాట్లాడాతూ విశాఖ ఉత్తర నియోజక వర్గం మాజీ శాసనసభ్యుడు విష్ణుకుమార్ రాజు ఇటీవల ఒక మీడియాలో ఇచ్చిన ఇంటర్వ్యూలో విశాఖ పరిపాలన రాజధాని ఏర్పాటుకు వ్యతిరేకంగా మాట్లాడడం చూస్తుంటే చంద్రబాబు కుట్రలో ఆయన కూడా భాగస్వామీ అయినట్లు తెలుస్తుందని అన్నారు. ఇదంతా టిడిపి సీటు కోసం విశాఖపై విషం చిమ్ముతూన్నారని అన్నారు. పదవి వ్యామోహంతో విశాఖను రాజధానిగా వ్యతిరేకిస్తున్నారనీ విశాఖ వాసిగా అనడం ఆశ్చర్యకరం. విశాఖపట్నంలో నివాసం ఉంటూ ఈ ప్రాంతం నుండి వ్యాపారాలు చేస్తూ, ఈ ప్రాంత ప్రజలను తప్పుదోవ పట్టించడం సమంజసం కాదన్నారు.పరిపాలన రాజధానికి విశాఖ అన్ని విధాల అనుకూలమని గతంలో పలు మీడియా సంస్థలతో ఇచ్చిన ఇంటర్వ్యూలో విష్ణు కుమార్ రాజు మాట్లాడారని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు మాట మార్చి ఇంతలా దిగజారి మాట్లాడుతారు అనుకోలేదనీ, ఉత్తరాంధ్ర ప్రజల మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడిన విష్ణు కుమార్ రాజు వెంటనే క్షమాపణ చెప్పాలనీ కెకె రాజు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కటూమురి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ రావు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హునుక్, అల్లు శంకర్ రావు, స్టాండింగ్ కమిటీ మెంబర్ సారిపిల్లి గోవింద్, కార్పొరేటర్లు పద్మారెడ్డి, ఆళ్ళ లీలావతి శ్రీనివాస్, కంటిపాము కామేశ్వరి,రేయ్యి వెంకట్ రమణ, కె. వి. యన్ శశికళ మరియు నీలిరవి, తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ రాహుల్ స్థానంలో ఇషాన్ కిషన్‌కి పిలుపు..

ఇంగ్లాండ్ వేదికగా జూన్ 7 నుంచి ఆస్ట్రేలియాతో ప్రారంభంకానున్న వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కి ప్రకటించిన భారత్ జట్టులో ఒక మార్పు జరిగింది. గాయపడిన ఓపెనర్ కేఎల్ రాహుల్ స్థానంలో యంగ్ వికెట్ కీపర్ ఇషాన్ కిషన్‌ని జట్టులోకి ఎంపిక చేసినట్లు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) సోమవారం ప్రకటించింది. ఐపీఎల్ 2023లో ఆడుతూ కేఎల్ రాహుల్ గాయపడ్డాడు. దాంతో ఇప్పటికే ఐపీఎల్ జట్టు లక్నో సూపర్ జెయింట్స్‌ని కేఎల్ రాహుల్ వీడగా.. అతని స్థానంలో కరుణ్ నాయర్‌ని తీసుకున్నారు. డబ్ల్యూటీసీ ఫైనల్‌కి భారత్ జట్టు ఇదే: రోహిత్ శర్మ (కెప్టెన్), శుభమన్ గిల్, చతేశ్వర్ పుజారా, విరాట్ కోహ్లీ, అజింక్య రహానె, ఇషాన్ కిషన్, కేఎస్ భరత్ (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ షమీ, మహ్మద్ సిరాజ్, ఉమేశ్ యాదవ్, జయదేవ్ ఉనద్కత్

స్టాండ్ బై ప్లేయర్లు: రుతురాజ్ గైక్వాడ్, ముకేశ్ కుమార్, సూర్యకుమార్ యాదవ్

# విదేశీ గడ్డపై సత్తా చాటిన బాలుడు

## - విశ్వ విజేత తెలుగు తేజం



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సెర్బియాలో జరిగిన అంతర్జాతీయ చెస్ పోటీల్లో విశాఖకు చెందిన కలిదిండి హార్దిక్ వర్మ (7) సత్తా చాటి తొలి స్థానంలో నిలిచాడు.. అండర్ 7 క్లాసిక్, ర్యాపిడ్ విభాగాల్లో 1542 , 1774 రేటింగుతో వరల్డ్ ఛాంపియన్ అయ్యాడు. మొత్తంగా ఎనిమిది రౌండ్లలో మూడు రౌండ్లలో విజయం, నాలుగు డ్రా, ఒక రౌండ్ లో ఓటమి ఆట ఇలా సాగింది. హార్దిక్ వర్మ ఆడే విధానం చూసి వివిధ దేశాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఆశ్చర్యపోయారు.అంతే కాదు గతంలో నేషనల్ యంగెస్ట్ ప్లేయర్ అవార్డు కూడా అందుకున్నాడు హార్దిక్. మూడున్నరేళ్లకే ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్తానం దక్కించుకున్నాడు.

# సత్వర కేసులు పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్

## - సెక్రటరీ,డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎం వి శేషమ్మ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : సత్వరమే కేసులు పరిష్కారానికి జాతీయ లోక్ అదాలత్ ఎంతగానో దోహదపడుతుందని సెక్రటరీ, డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎం.వి శేషమ్మ అన్నారు. సోమవారం మధ్యాహ్నం న్యాయ సేవా సదన్ ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గౌరవ నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ న్యూఢిల్లీ వారి ఆదేశాల మేరకు ఈనెల. 13 వ తేదీన శనివారం అన్ని జిల్లా కోర్టుల సముదాయాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుందని, ఈ అవకాశం ప్రజలందరూ వినియోగించు కోవాల్సిందిగా కోరారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో అన్ని సివిల్ కేసులు, మోటార్ యాక్సిడెంట్, చట్టపరంగా రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, మరియు ప్రీ లిటిగేషన్ కేసులు ( చెక్కు బౌన్స్ కేసులు,బిఎస్ఎన్ఎల్) తదితర కేసులు రాజీ పడుటకు అవకాశం ఉన్నందున ప్రజలందరూ' రాజీయే రాజమార్గము" ద్వారా ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించు కోగలరని కోరారు.

# "డయల్ యువర్ మేయర్" కు 16, "స్పందన"కు 95 ఆర్జీలు



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : "డయల్ యువర్ మేయర్" కు 16, "స్పందన"కు 95 ఆర్జీలు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె జివిఎంసి కమిషనర్ సి ఎం సాయికాంత్ వర్మతో కలసి జివిఎంసి ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో "డయల్ యువర్ మేయర్", "స్పందన" కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ "డయల్ యువర్ మేయర్" కార్యక్రమంలో 16 ఆర్జీలు వచ్చాయని, వాటిలో విభాగాల వారీగా ఇంజినీరింగ్ కు 4, టౌన్ ప్లానింగ్ కు 2, డిసి(రెవెన్యూ) కు 3, పబ్లిక్ హెల్త్ కు 2, యుసిడి కు 4, చీఫ్ వెటరినరి ఆఫీసర్ (సివిఒ) కు 1 వచ్చాయి. అలాగే "స్పందన" లో మొత్తం 95 ఫిర్యాదులు వచ్చాయని, వాటిలో రెండవ జోన్ కు 15, మూడువ జోన్ కు 12, నాల్గవ జోన్ కు 12, ఐదవ జోన్ కు 6, ఆరువ జోనుకు 12, ఎనిమిదివ జోన్ కు 9, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 29 ఫిర్యాదులు, మొత్తము 95 ఫిర్యాదులు వచ్చాయన్నారు. వీటిలో ఏ ఓ (ఫైనాన్స్) కు 2, పిఆర్ఓ కు 1, యుసిడికి 11, రెవెన్యూ నకు 7, ప్రజారోగ్యానికి 13, టౌన్ ప్లానింగ్ కు 38 ఫిర్యాదులు వచ్చాయి. వీటిని నిర్ణీత సమయంలో పరిష్కరించాలని తెలిపారు, ఆ ఆర్జీలపై అలసత్వం వహించిన అధికారిపై చర్యలు తీసుకునేందుకు ఉపేక్షించేది లేదని, "స్పందన" కార్యక్రమంలో కొంత మంది అధికారులు రానందున వారి నుండి వివరణ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గత రెండు వారాలు నిర్వహించిన "డయల్ యువర్ మేయర్", "స్పందన"కు వచ్చిన ఆర్జీలు పరిష్కరించినట్లు నా వద్ద రిపోర్ట్ వుందని, దీని ఆధారంగా ఆయా ఆర్జీ దారునితో నేరుగా మాట్లాడడం జరుగుతుందని, పరిష్కరించని ఆర్జీలు పరిష్కరించినట్లు చూపితే, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసి రావు, ప్రధాన ఇంజినీరు రవి కృష్ణ రాజు, ఎగ్జమినర్ ఆఫ్ అక్కౌంట్స్ సి వాసుదేవ రెడ్డి, చీఫ్ సిటీ ప్లానర్ వి సునీత, డిసి(రెవెన్యూ) ఫణిరాం, సెక్రటరీ పి. నల్లనయ్య, ఎఫ్.ఎ & ఎ.ఓ మల్లికాంబ, డిపిఓ చంద్రిక, రీజనల్ ఫైర్ ఆఫీసర్ సి హెచ్ కృపావాసం, పి.ఓ(యుసిడి) సూర్యకళ, డిసిపిలు, ఎసిపిలు, పర్యవేక్షక ఇంజినీర్లు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు గావించాలి

## జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్

విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పద్మనాభం, భీమిలి మండలాలలో ఆంధ్రప్రదేశ్ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో వెలుగు మరియు సహకార సంఘాల ద్వారా మొక్క జొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు గావించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాధన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం వారి ఛాంబర్ లో మొక్కజొన్న కొనుగోలుగు సంబంధించి జిల్లా కొనుగోలు కమిటీ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ గారి అధ్యక్షతన జరిగినది. ఈ క్రాఫ్ చేయించి మొక్కజొన్న అమ్మదలచిన రైతులు తమ పేర్లను వారి యొక్క రైతు భరోసా కేంద్రాలలో VAA/VHA ని సంప్రదించి తేదీ 12-05-2023 వరకు నమోదు

చేసుకోవలసిందిగా కోరినారు.రైతు భరోసా కేంద్రాలా వద్ద ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించిన రైతులనుండి ఏపీ మార్క్ ఫెడ్ వారి ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయడం జరుగుతుంది అని తెలియ జేశారు ఒక క్వింటా ధర 1962/- గా గవర్నమెంట్ వారు నిర్ణయించడం జరిగింది. తేమ శాంతం 14% కంటే తక్కువగా ఉండేలా ఆరబెట్టి కొనుగోలు కేంద్రానికి శాంపిల్ తీసుకోని రావాలని తెలియ జేశారు. రైతులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకొని గిట్టుబాటు ధర పొందాలని కోరినారు. ఈ సమావేశానికి అప్పలస్వామి జిల్లా వ్యవసాయ అధికారి. శోభారాణి PD,DRDA, మిల్టన్ జిల్లా సహకార అధికారి, యాసీన్ అసిస్టెంట్ డైరెక్టర్ మార్కెటింగ్ సూర్య ప్రకాష్ జిల్లా సప్లై అధికారి కే రమేష్ జిల్లా మేనేజర్ ఏపీ మార్క్ ఫెడ్ తదితరులు పాల్గొన్నారు.

# వైస్సార్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లు పరిశీలన



మధురవాడ (విజయభాను న్యూస్) : ముఖ్యమంత్రి చేతులమీదుగా దివంగత నేత వైస్సార్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి సంబందించిన ఏర్పాట్లను సోమవారం భీమిలి ఎంమ్మెల్యే అవంతి శ్రీనివాస్ ఏసీఏ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. పి ఎం పాలెం సమీపంలో ఉన్న ఎసిఎ - విడిసిఎ క్రికెట్ స్టేడియం అవరణలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వై ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఈ నెల 11 వ తేదీన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా అవంతి మాట్లాడుతూ ఈ నెల 11వ తేదీన ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా సుమారు మూడు గంటల ప్రాంతంలో వై ఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. అలాగే క్రికెట్ అసోసియేషన్ ప్రముఖులను, ఇటివల వరల్డ్ కప్ ఆడిన అండర్ 19 మహిళా క్రికెట్ క్రీడకారులను అభినందించడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేసిన అభివృద్ధి పై స్వయంగా ఆయనే క్రీడాకారులు తో మాట్లాడి తెలుసుకోవడం జరుగుతుందని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో క్రీడలకు ప్రాధాన్యత కల్పిస్తుంది అని గతంలో నేను క్రీడా శాఖ మంత్రి గా ఉన్నప్పుడు కూడా క్రీడాకారులను ప్రోత్సహించడమే కాకుండా వై ఎస్ ఆర్ క్రీడా పురస్కారాలు అందించమని , గ్రామీణ ప్రాంతం లో ఉన్న క్రీడా కారులను అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్లడమే ముఖ్య మంత్రి లక్ష్యమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సెక్రెటరీ ఎస్.ఆర్. గోపి నాథ్ రెడ్డి, భీమిలి ఆర్ డి ఒ భాస్కర్ రెడ్డి, చిన్న గదిలి తహశీల్దార్ సనపల రమణయ్య, నార్త్ ఎ సి పి శివరామి రెడ్డి, 8వ వార్డు కార్పొరేటర్ లోడగల అప్పారావు, 5,6,7 వార్డుల వైసిపి అధ్యక్షులు పోతిన శ్రీనివాస్, బొట్ట అప్పలరాజు, పోతిన హనుమంతు, గాదె రోశి రెడ్డి, పోతిన యల్లాజి, పోతిన ప్రసాద్, పిల్లా రమణ బాబు, గుంటు బోయిన సంజీవ్, పోతిన మూర్తి బాబు, సింహాచలం ట్రస్ట్ బోర్డ్ సభ్యులు పిల్లా కృష్ణ మూర్తి పాత్రుడు,ముందుండి రాజేశ్వరి, పిల్లా సూరిబాబు,జగుపిల్లి నరేష్,కుడితి రామారావు,బైపిల్లి ప్రసాద్, కురిటి లోహిత్ తదితరులు పాల్గొన్నారు.



VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com